ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 08, మే 2026 16 పేజీలు




2వ పేజీలో...

# మర్మమేమి ?

## సీతారామాలిఫ్ట్ లావాదేవీల్లో "ఇసి" నిబంధనలెక్కడ

- లక్షల టన్నుల సాయిల్ తరలిపోతున్నది
- ఇరిగేషన్ నేరుగా వ్యాపారం చేయవచ్చా
- ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ రూల్స్ మరిచారా
- పొల్యూషన్ అనుమతులు తీసుకున్నారా
- దారిపొడవునా ప్రజలు అవస్థలు పడుతున్నారు
- ఇంజనీర్లకు చూపు మందగించిందా
- ఎన్‌జిటిలో ఫిర్యాదుకు సిద్ధమైన ఓ మాజీ మంత్రి

అశ్వారావుపేట/సత్తుపల్లి: ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల విభాగం మెడకు పెద్ద చిక్కే చుట్టుకోబోతున్నది. సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ 10 వ ప్యాకేజ్ కాలువల తవ్వకాల్లో వచ్చిన మిగులు మట్టిని స్థానిక ఇరిగేషన్ వారు పెద్దఎత్తున అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఏకంగా 40లక్షల టన్నుల సాయిల్‌ని ఇతర ప్రైవేటు అవసరాలకు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా తోసిపడేస్తున్నారు. గండుగులపల్లి సమీపంలో మొండివర్రె కాలనీకి పడమటి వాయువ్య దిక్కున నిల్వచేసిన భారీ గుట్టలనుంచి ఈ మట్టిని ట్రక్కులు తరలించుకుపోతున్నాయి. రోజుకి కేవలం 10 వాహనాలను మాత్రమే రిజిస్టర్ చేశామని, వాటివరకే రవాణాలో పాల్గొంటున్నాయని సంబంధిత ఇంజనీర్ ఒకరు ప్రభాతవార్తకు తెలిపారు. 20వేల క్యుబిక్ మీటర్ల మట్టికోసం కొందరు ప్రైవేటు వ్యక్తులు డబ్బులు చెల్లించారని, మైనింగ్ శాఖ అప్రూవల్ ద్వారా హైలెవెల్ ప్రొసీడింగ్స్ నడిపి., ఈ తంతు పూర్తిచేశామని., ఈవిధంగా కాలువల తవ్వకాల్లో వచ్చే సర్‌ప్లస్‌ని అమ్ముకునే వెసులుబాటు ఉన్నదని ఆ అధికారి పేర్కొన్నారు. కమర్షియల్ సేల్ ద్వారా ఎంతో కొంత

## ఏసీబీ వలలో ఎఫ్‌డీవో, డీఆర్‌వో

16లో...

రూ. 3.5 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఎఫ్‌డీఓ, డీఆర్ఓ






2వ పేజీలో...

## ఖమ్మం నగర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి

### దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చాం..

### ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు, యుపిఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నేతాజీ పార్క్, డి.ఎఫ్.టి. స్కీమ్ క్రింద త్రాగునీరు సరఫరా సౌకర్యాన్ని



# మట్టి అమ్మకాల్లో మర్మమేమి ?

## మొదటి పేజీ తరువాయి..

అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోడానికి "కమర్షియల్ సేల్" అనే విధానాన్ని తెలంగాణా ప్రభుత్వం అమలుచేస్తుండటం మాత్రం నిజమే. ఐతే సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనేది చాలా పెద్దది. కేంద్ర పర్యావరణ అటవీ అనుమతుల మంజూరు తర్వాతే కొనసాగుతున్న విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందువల్ల ఈ కాలువల సర్ప్లస్ సాయల్‌ని అమ్మేయ డమనేది ఇంజనీర్లు చెప్పినంత తేలికా అంటే కాదనే చాలా మంది నిపుణులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన అంశాలగురించి చర్చిద్దాం

**మట్టి తరలింపుకు "ఇసి" అడ్డంకి అవునా కాదా**

గండుగులపల్లి సమీపంలోని సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ 10 వ ప్యాకేజ్ నుంచి లక్షల టన్నుల సరప్లస్ సాయల్ అమ్మకాల అంశం అనేక సాంకేతిక అవరోధాలతో కూడుకుని ఉంటుందని తెలుస్తున్నది. ముఖ్యంగా తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న "సేల్‌పాలసీ" ప్రకారం చూసినా., ముందుగా "ఆక్షన్" పెట్టాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అలాంటిదేమీ లేదు. నేరుగా ఎవరో ప్రైవేటు వ్యక్తులు అడగంగానే వారికి సర్కార్‌వారీ రేటుని ఫిక్స్‌చేసేసి ఇరిగేషనే ఓ ధర నిర్ణయించినట్లు కనిపిస్తున్నది. ఇక ప్రధానమైందేమంటే..ఈ ప్రాజెక్ట్‌కి "ఇసి" క్లియరెన్స్‌లున్నాయి. అందులో అనేక నిబంధనలున్నాయి. వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదు. ఉదాహరణకు పరిశీలిస్తే.. నెంబర్: జె.12011/16/2017/ఐఎ.1(ఆర్) తేదీ: 07.01.2019 ద్వారా కేంద్ర పర్యావరణ అటవీ క్లైమేట్‌ఛేంజ్ మంత్రిత్వశాఖ "ఇసి" క్లియరెన్స్ ఇచ్చింది. ఇందులో "నోయస్ మోనిటరింగ్ అండ్ ప్రివెన్షన్" "వేస్ట్ మేనేజ్‌మెంట్" ఛాప్టర్లలో చాలా స్పష్టమైన కండిషన్లు పెట్టారు. ఏదేని ఇలాంటి మట్టి తరలింపు అంశాల్లో ఇరిగేషన్ చాలా జాగ్రత్తలు పాటించాలని నిర్దేశించారు. బయలాజికల్ ఇన్‌బ్యాలెన్స్ సరిచూసుకోవాలని, శబ్ద కాలుష్యం లేకుండా ఉండాలని అందులో హెచ్చరిస్తే.,గండుగులపల్లి 10 వ ప్యాకేజ్ నుంచి రోజుకి 20 కి పైగా భారీ ట్రక్కుల్లో జరుగుతున్న రవాణా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తీవ్ర అసౌకర్యాలను కల్గిస్తున్నది. దుబ్బ రేపుకుంటూ అవి పరుగులు పెడుతుంటే రోడ్లమీదివారు ప్రాణాలరచేత పట్టుకుని బతుకుతున్నారు. ఆ ట్రక్కులు మితిమీరిన వేగంతో గ్రామాలను వణికిస్తున్నాయి. "ఇసి" లో కేంద్ర ప్రభుత్వం సూచించినట్లు మరి ముందస్తు జాగ్రత్తలు ఏం తీసుకున్నారో ఇరిగేషన్ వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. అంతే కాదు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అప్రూవల్స్ కూడా కావాలని "ఇసి" లో చెప్పారు. ఇక్కడెక్కడా పొల్యూషన్ కంట్రోల్ వారి అప్రూవల్స్ ఏమైనా ఉన్నాయా అనేది కూడా ఇంజనీర్లు వెల్లడించాలి. ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్ ఏక్ట్ 1974/1981 ఆధారంగా గాలి కలుషితం కారాదని కూడా ఇదే క్లియరెన్స్‌లో చెప్పారు. కానీ భారీ ట్రక్కులు దుమ్ము రేపుతుంటే ఇది సమాజానికి చేటు కాదా. ఏదేని ఉల్లంఘన జరిగినట్లయితే బాధితులు ఎవరైనా సరే ఎన్‌జిటిలో ఫిర్యాదు చేసే వీలున్నది. అందువల్లనే ఓ మాజీ మంత్రి సారధ్యంలో ఈ భారీ మట్టి తరలింపుపై అన్ని రూల్స్‌నీ కోడ్ చేస్తూ ఫొటోగ్రాఫ్స్‌ల సాయంతో ఎన్‌జిటి చెన్నయ్ బెంచ్‌మీద తెలంగాణా ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్, మైనింగ్, విభాగాలను ప్రతివాదులుగా చేర్చి ఫిర్యాదు చేయబోతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ సందర్భంగా మరో ముఖ్య విషయాన్ని కూడా చెప్పాలి. "ఇసి" నిబంధనలు ఉల్లంఘిస్తే అసలుకే ఎసరొచ్చే ప్రమాదముంది. సీతారామాలిఫ్ట్ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది. దీనికి సంబంధించిన అనేక ముఖ్య నిబంధనలు రేపటిసంచికలో.

# ఖమ్మం నగర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి

## మొదటి పేజీ తరువాయి..

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ముందుగా 46 వ డివిజన్ సారథి నగర్ ఆర్.యు.బి వద్ద మున్సిపల్ సాధారణ నిధులు ఒక కోటి 8 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, పంపింగ్ వెల్ 33వ డివిజన్ లో సుడా నిధులు 30 లక్షలతో, 34 వ డివిజన్ లో 53 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణపనులకు, 32వ డివిజన్ గుట్టల బజార్ లో 30 లక్షలతో, 50 లక్షలు సాధారణ నిధులతో సీసీ కాలువల నిర్మాణ పనులకు, 40వ డివిజన్ నిజాంపేటలో 66.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు, 55వ డివిజన్ వేణుగోపాల్ నగర్ లో 101.60 లక్షలతో సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు, 50వ డివిజన్ రాపర్తి నగర్ బైపాస్ రోడ్డు వద్ద చౌదరి హోటల్ నుండి రైల్వే కల్వర్టు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు, 15వ డివిజన్ లో 30 లక్షలతో అదనపు గదుల నిర్మాణ, మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అలాగే 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో 39.40 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్, కల్వర్టు లను, 12వ డివిజన్ లకారం ట్యాంక్ బండ్ వద్ద 49.80 లక్షలతో ఏర్పాటు చేసిన నేతాజీ పార్క్ ను, 15వ డివిజన్ అల్లిపురం లో అమృత్ నిధులు కోటి 60 లక్షలతో నిర్మించిన 9 లక్షల లీటర్ల సామర్థం గల మంచినీటి వాటర్ ట్యాంక్, మున్సిపల్ నిధులు కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన డ్రింక్ ఫ్రమ్ ట్యాప్ సరఫరాను మంత్రివర్యులు ప్రారంభించారు.అనంతరం అల్లీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికి మనకు ఉన్న అవకాశం మేరకు



సేవ చేసే అవకాశం మనకు లభించిందని, దానిని గత 5 సంవత్సరాలుగా చక్కగా నిర్వహించిన కార్పొరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు.ఖమ్మం ప్రజలు, శ్రీ రామ చంద్ర మూర్తి ఇచ్చిన అవకాశం మేరకు గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని, మొదట ఎన్టీఆర్ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, అన్ని పార్టీలలో సముచితమైన స్థానం, గౌరవం తనకు లభించిందని అన్నారు. పల్లె పల్లెకు రహదారి, మంచి నీరు విద్యా, వైద్యం సౌకర్యంతో పాటు భారీ ప్రాజెక్టులు కూడా తీసుకుని వచ్చి ఖమ్మం జిల్లా చరిత్రలో తనకు ఒక పేరు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా పని చేసామని అన్నారు. నేను తప్పు చేస్తే ప్రజలకు చెడు పేరు వస్తుందని ఒక యజ్ఞం చేసినట్లుగా నిష్టగా రాజకీయం చేస్తున్నానని అన్నారు. జీవితంలో తనకు ఇంతటి గౌరవం తీసుకుని వచ్చిన ప్రజలకు మనస్ఫూర్తిగా పని చేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఖమ్మం ప్రజల మన్నలను పొందాలని భగవంతుని కోరుకుంటూ ఐదు సంవత్సరాలు విజయ వంతంగా పదవికాలం పూర్తి చేసుకున్న కార్పొరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ.. 24 గంటల పాటు నీరు వచ్చే విధంగా అల్లిపురంలో వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కారణంగా ఇక్కడ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, స్వామి నారాయణ కళాశాల, ఇస్కాన్ టెంపుల్, వెలుగు మట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం గత 5 సంవత్సరాలుగా ఖమ్మం నగర పాలకవర్గం కృషి చేసిందని అన్నారు. అనంతరం మంత్రివర్యులు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిసిహెచ్ఎస్ గంగాధర్, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ శ్రీనివాస్, ఏఈ నవజ్యోతి, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయికి ఎంపికైన అశోక్‌కు నగదు ప్రోత్సాహం

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు అశోక్‌ను ఖమ్మం రన్నర్స్ క్లబ్ ఘనంగా అభినందించింది.క్రీడా కోచ్ గౌస్ గారి ఆధ్వర్యంలో అశోక్‌కు రూ.7,000 నగదు ప్రోత్సాహకంగా అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా నుండి ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గతంలో కూడా పలువురు జిల్లా క్రీడాకారులకు ఖమ్మం రన్నర్స్ క్లబ్ సహాయం చేసి, వారి ప్రతిభను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తోడ్పాటు అందించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని యువ క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఖమ్మం జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖమ్మం రన్నర్స్ క్లబ్ చేపడుతున్న ఈ కార్యక్రమాలను క్రీడాభిమానులు అభినందించారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగికి న్యాయం చేయాలి

**మహబూబాబాద్ రూరల్,మే7,ప్రభాతవార్త:**



జిల్లాలోని డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ జమాల్ గత 18 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగిగా విదులు నిర్వహించాడని ఇటీవల ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందకపోవడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడని అతని కుటుంబానికి న్యాయం చేయాలని ఎన్‌హెచ్‌ఎం జెఎసి ఆధ్వర్యంలో గురువారం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, డియంమెచ్‌వో రవిరాథోడ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా అధ్యక్షుడు దుంగ్రోత్ కుమార్ మాట్లాడుతూ వారి కుమారినికి కారుణ్యనియామకం కింద ఉద్యోగం కల్పించాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందుల నాగరాజు, జ్యోతి, సువర్ణ, నీలమ్మ, హరిత, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న టీజీఎడ్‌సెట్ -2026 ప్రవేశపరీక్ష

**ఎడ్యుకేషన్ కేయూ, మే 7 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2026 విద్యాసంవత్సరానికి సంబంధించిన టీజీ ఎడ్‌సెట్ -2026 ప్రవేశ పరీక్షను ఆన్‌లైన్ విధానంలో (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు టీజీ ఎడ్‌సెట్ -2026 కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశపరీక్ష తెలంగాణ రాష్ట్రంలోని 16ప్రాంతీయ కేంద్రాలలోని 59పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లలో జరుగుతుందని పేర్కొన్నారు. మొదటిసెషన్ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు మొత్తం 35,482మంది అభ్యర్థులు తమపేర్లను నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఈనెల 8,9 తేదీలలో రూ.5వేల అపరాధ రుసుముతో తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని తెలిపారు. అలాగే, ఎడ్‌సెట్ – 2026హాల్ టికెట్లను ఈనెల 9వ తేదీ ఉదయం 10గంటల నుండి అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ తెలిపారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

కారేపల్లి మే 7 ప్రభాతవార్త

సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్ద బోయిన



ఉమాశంకర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం ఇల్లందులో తరంగా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తనయుడు మాలోత్ విగ్నేష్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, షేక్ షఫీ, షేరు, హనీఫ్, భీముడు నాయక్, ధారావత్ వినోద్ కుమార్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

తల్లాడ, మే 07, ప్రభాతవార్త

రైతాంగ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం గంగదేవిపాడు సొసైటి ఆవరణలో జరిగిన ప్రగతి ప్రణాళిక వారోత్సవాల కార్యక్రమంలో రైతులకు విద్యుత్, వ్యవసాయ శాఖ



ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో ప్రభుత్వం వ్యవసాయ, విద్యుత్ శాఖకు ప్రాధాన్యత సంతరించుకుందని గుర్తు చేశారు. రైతులు కూడా రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలని, రసాయనాలు ఎక్కువగా వాడటం వలన పెట్టుబడి పెరగటంతో పాటు భూసారం తగ్గిపోయి కొన్ని సందర్భాల్లో అనారోగ్యానికి కూడా గురవ్వాల్సి వస్తుందని వాపోయారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఏఓ ఎండి. తాజుద్దీన్, సొసైటీ చైర్మన్లు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి,సర్పంచ్ తేళ్ళపుట్ట వెంకటమ్మ, నాయకులు దిరిశాల నరసింహారావు, గణేశుల రవి, తాతా భాస్కరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, దేవరపల్లి శ్రీను, అడపా అనిల్, దుండేటి వీరారెడ్డి, కాపా సుధాకర్, ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్, జక్కంపూడి రమేష్, కొమ్మినేని ప్రభాకరరావు, తేళ్ళపుట్ట శ్రీదేవి, తూము నరసింహారావు, ట్రాన్స్‌కో ఏడిఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

తల్లాడ, మే 07, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ ఇంటి పేరుతో ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు మంజూరు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం నూతనకల్ గ్రామంలో పది ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం గృహ నిర్మాణ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి సంవత్సరంలోనే నియోజకవర్గానికి 5 వేల గృహాలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

# రెడ్‌మి ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

తల్లాడ, మే 07, ప్రభాతవార్త

వేసవిలో దాహార్తిని తీర్చడం కోసం రెడ్ మీ ఇండియా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వారం రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ప్రజల నుండి వినతులు రావడంతో బస్టాండ్ సెంటర్‌లో కూడా చలివేంద్రం ఏర్పాటు చేయాలని రెడ్ మీ ఇండియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ మనోహర్ జేమ్స్ సహకారంతో ప్రారంభించడం జరిగిందని నిర్వాహకులు తిమోథి తెలిపారు. చలివేంద్రాన్ని ఎస్సై వెంకటేష్ ప్రారంభించగా కార్యక్రమంలో దారెల్లి ఇందిర, వాకదాని రామకృష్ణ, చిర్రా లింగయ్య, వజ్రాల వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, రాచమళ్ళ వెంకటేశ్వర్లు, అభి పాల్గొన్నారు.






# వ్యక్తి పై కేసు నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, మే 07:

మణుగూరులో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్, వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్ వారి విధులను ఆటంకపరుస్తూ కత్తి తో దాడికి ప్రయత్నించినటువంటి ఓ వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీ ఐ నాగబాబు గురువారం తెలిపారు. మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామానికి చెందిన సోలం నాగేశ్వరరావు అనే వ్యక్తి ఈ నెల 6వ తేదీన మద్యం తాగి బండి నడుపుకుంటూ వస్తున్నాడు. మణుగూరు పోలీసులు మండలం లోని తోగ్గూడెం శ్రీ సమ్మక్క సారక్క టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఈ క్రమంలో అతన్ని ఆపి డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా అతనికి 80 బీఏసీ పర్సంటేజ్ రాగ అతనిని తిరిగి ఇంటికి పంపించారు. అతను ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి నాకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తారా అంటూ వాహనాలు తనిఖీ చేస్తున్న మణుగూరు పోలీస్ ల విధులను ఆటంకపరుస్తూ కత్తి తో దాడికి ప్రయత్నించాడు. దీంతో అతని పై కేసు నమోదు చేసి గురువారం అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

# కొణిజర్ల మండలంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జోరు...

**నిర్వహిస్తున్న నిందుతుడిని అదుపులోకి తీసుకొన్న కొణిజర్ల పోలీసులు..**

**వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ**

కొణిజర్ల మే 07ప్రభాత వార్త :

మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో అక్రమంగా ఐపీఎల్2026 క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందుతుడిని కొణిజర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. తనికెళ్ల గ్రామంలోని అమ్మ టిఫిన్ సెంటర్ వద్ద ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సూరజ్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారన్నారు. ప్రధాన నిర్వాహకుడు గుగులోత్ వెంకటేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందుతుడు వద్ద నుండి రూ.3,000 నగదు, బెట్టింగ్‌కు సంబంధించిన 8 రాతపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. దర్యాప్తులో నిందితులు మొబైల్ ఫోన్ కాల్స్ ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడైందన్నారు. బెట్టింగ్‌లో పాల్గొన్న వారి నుండి డబ్బులు సేకరించి, మ్యాచ్‌లు పూర్తైన తర్వాత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని విజేతలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 103/2026 కింద తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా.. మండల పరిధిలో మిగతా గ్రామాల్లోనూ ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారం కొందరు ఫోన్ల ద్వారా జోరుగా సాగిస్తున్నారని ప్రజల బహిరంగా తెలపడం గమనార్హం.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు

**మల్లిబాబు యాదవ్, షేక్ ఫత్తే మహమ్మద్, చిత్తారి సింహాద్రి యాదవ్**

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

ఎండ తీవ్రతతో వాతావరణం వేడెక్కి ఉడకపోతతో ఉన్నప్పటికీ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహ మ్మద్, అఖిలభారత యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ గురువారం పలు శుభకార్యాలలో,దశ దిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్నారు.కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన కొరివి నాగరత్నం( ఇస్సాకు) రమాదేవి దంపతుల కూతురు విజయ కుమారి కళ్యాణ్( భద్రాద్రి కొత్తగూడెం జి ల్లాచుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన తోక ల చంద్రరావు సాయమ్మ ల కుమారు డు ) ల వివాహం సందర్భంగా కొత్త లింగాల ధనలక్ష్మి ౖ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రధానం కార్యక్రమానికి,పండితాపురం గ్రామానికి చెందిన చల్లా యాదగిరి య శోద దంపతుల కుమారుడు రాజేష్ ఇందు( ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన బత్తుల యుగంధర్ జ్యోతి ల కూతురు )ల స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన వివాహంకు, ముచ్చర్ల గ్రామానికి చెందిన ఎల్లబోయిన సురేష్ స్వప్న ల కూతురు కృత్విక్ నారాయణ, కుమారుడు కృతిక నారాయణల నూతన పట్టు వస్త్రాల అలంకరణ వేడుక స్థానిక శ్రీ లక్ష్మీ ౖ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ శుభకార్యాలలో మల్లి బాబు యాదవ్ పాల్గొని అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం ముచ్చర్ల గ్రామానికి చెందిన కనకపూడి వీరస్వామి మాతృమూర్తి కనకపుడి నరసమ్మ ఇటీవల వృద్ధాప్య నారోగ్యంతో మరణించడంతో ఆమె దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమాలలో ఖమ్మం నగర టిఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఖమ్మం నగర కార్పొరేటర్లు కూరాకుల వల రాజు,బత్తుల మురళి,చేతుల నాగేశ్వరరా వు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,ఏపూరి మహేందర్ కుమార్, జి.గబ్రు నాయక్, గుంటుపల్లి శోభన్ బాబు,ఎల్లబోయిన నారాయణ, కళమ్మ,గూడూ రు రాజయ్య, బుచ్చమ్మ, సుంసు, బత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.



## వేతన ఒప్పందంపై జేసిఎల్‌కి ఐఎన్‌టియుసి మిత్రపక్షాల ఫిర్యాదు



**సారపాక ,ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో జరిగినటువంటి14వ వేతన ఒప్పందం పై ఐఎన్టీయూసీ మిత్రపక్షల ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ కార్యాలయంలో కమిషనర్ కె.రాజేంద్రప్రసాద్ కి ఫిర్యాదు పత్రాన్ని అందజేసి ఒప్పందం జరిగిన విధానం ఒప్పంద వివరాలు పరిశ్రమలో పరిస్థితిని ఒప్పందాన్ని కార్మికులు వ్యతిరేకిస్తున్న విధానాన్ని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గోనే రామారావు. యారం పిచ్చిరెడ్డి వివరిస్తూమా పరిశ్రమలో కార్మికుల విషయంలో గుర్తింపు సంఘం మరియు యాజమాన్యం నిరక్ష ్య ధోరణి కార్మికుల హక్కులకు భంగం పై మీ తక్షణ జోక్యం అవసరమని ప్రస్తుతం మా పరిశ్రమలో యాజమాన్యం, గుర్తింపు సంఘంతో గత 6 నెలల నుండి 14 వ వేతన ఒప్పంద చర్చలు సాగిస్తూ, ఐదో తేదీ మంగళవారం ఒప్పందం పూర్తయిందని చెప్పి వివరాలు వెల్లడించారు. ఒప్పందం కార్మికులకు ఏమాత్రం ఆమోదయోగంగా లేదని.94.5 మంది కార్మికులు వ్యతిరేకిస్తున్నారని 100 మంది పర్మినెంట్ కార్మికులను తగ్గిస్తూ వేతనం ఒప్పందం చేశారని మా పరిశ్రమలో సాలీనా ఉత్పత్తి 70 వేల టన్నుల నుంచి 8 లక్షల టన్నులకు పెరిగినా, కార్మికుల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మారలేదని వాళ్ళు ఇచ్చిన మేనిఫెస్టో కి ఏమాత్రం సంబంధం లేకుండా ఒప్పందం పూర్తి చేశారని అదేవిధంగా 18 నెలల క్రితం టి ఎన్ టి యు సి నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ, కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట ముంచారన్నారు. కాబట్టి పై సమస్యలు అత్యంత ప్రాధాన్యత గా భావించి మీ తక్షణ జోక్యం చేసుకుని ఉత్పత్తికి, పారిశ్రామిక శాంతికి భంగం కలగకుండా వేతన ఒప్పందం పరిశీలించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతారని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మిత్రపక్షాల నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.రంగబాబు. హరి తదితరులు పాల్గొన్నారు.




## కుమార్తె పుట్టినరోజున పేద విద్యార్థినికి విద్యా సాయం

- ఏటా రూ 12. వేలు ఆర్థిక సహాయం
- ఆదర్శవంతం ఆయన ఆశయం

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



తన కుమార్తె శ్రీనిక పుట్టినరోజు సందర్భంగా తండ్రి లేని పేద విద్యార్థినికి విద్యా దానం చేయాలని సంకల్పించాడు ఓ దాత. అతను ఎవరో కాదు భద్రాచలానికి చెందిన భార్గవ్ వివరాల్లోకి వెళితే భార్గవ్ తన కూతురు "శ్రీనిక" ఐదవ పుట్టినరోజు సందర్భంగా... తన కూతురి ముఖంలోని చిరునవ్వును రెట్టింపు చేసేలా పేదరికంలోని ఉన్న చిన్నారికి సాయం చేసి, తన కూతురితో పాటు ఆమెను కూడా చదివిపించాలని, తన కూతురు పెద్దాయన తర్వాత ఆ చిన్నారిని చూసి ఎంతో సంతోషపడాలని భార్గవ్ ఆలోచించాడు. ఈ క్రమంలో రాజుపేట కాలనీకి చెందిన బండి కుమారి (26), భర్త లేకపోవడంతో కూలి పని చేస్తూ ఆమె ఇద్దరు పిల్లల్ని పోషిస్తున్న విషయాన్ని భార్గవ్ తన మిత్రుడు రాజా కిరణ్ ద్వారా తెలుసుకున్నాడు. మూడవ తరగతి చదువుతున్న కుమారి మొదటి కూతురు బండి స్నేహిత పూర్ణిమ ను (10) భార్గవ్ తన కూతురి "శ్రీనిక" పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి వరకు చదివిస్తానని వారికి తెలియజేస్తూ గురువారం 12,000/- తన మిత్రుడు కిరణ్ ద్వారా వారికి అందజేశాడు. ఇదే తరహాలో పాప చదువు కొరకు పదో తరగతి వరకు ప్రతి ఏటా 12,000/- వేలు అందజేస్తానని ఆయన తెలిపారు. పుట్టినరోజు నాడు కుటుంబ సభ్యులతో విందులు ఏర్పాటు చేసి, అవసరం లేని ఖర్చులతో హంగులకు పోతున్న తరుణంలో తన కూతురి పుట్టినరోజు మరొక చిన్నారికి విద్యా సాయం చేసి అండగా నిలిచిన భార్గవ్ నేడు అనేకమందికి ఆదర్శం.

## మానవత్వం పరిమళించింది

- ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన యువకులు



**సారపాక, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని నిరూపించారు సారపాక యువకులు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబానికి బొబ్బిలి ఉదయ్ కుమార్, బుక్య లాల్ సాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.అసలేం జరిగింది: ఇటీవల సారపాక శ్రీ లక్ష్మీ ్మ గణపతి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుండగా అనుకోకుండా ధ్వజస్తంభం విరిగిపడింది. ఈ ప్రమాదంలో సారపాక ఆర్చి వద్ద అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న నర్మదాకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెకు రెండు కాళ్లు, ఛాతీ పక్కటెముకలు విరిగిపోయాయి. నర్మద భర్త ప్రభాకర్ ఐటీసీ లో కర్మాగారంలో ఎన్‌మాస్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వీరికి ఐదేళ్ల పాప, 18 నెలల చిన్నారి ఉన్నారు. తల్లిదండ్రులు లేకపోవడంతో నర్మదను చూసుకునే దిక్కు లేక, చిన్న పిల్లలతో ప్రభాకర్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఆసుపత్రి ఖర్చులు, ఇంటి అద్దె, పిల్లల పోషణ భారంగా మారింది.ఆదుకున్న యువకులు: వారి దీనస్థితి చూసి చలించిన బొబ్బిలి ఉదయ్ కుమార్ 25 కేజీల బియ్యం బస్తా అందజేశాడు. బుక్య లాల్ రూ.500 విలువైన కూరగాయలు ఇచ్చి తన వంతు సాయం చేశాడు. చూసిన వాళ్లంతా అయ్యో పాపం అనడమే తప్ప ఆర్థికంగా ఆదుకునే వారు కరువయ్యారు. ఇలాంటి నిరుపేద కుటుంబాన్ని ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆదుకోవాలి" అని స్థానికులు కోరుతున్నారు.సహాయం కోసం:.. ఆపదలో ఉన్న ఈ కుటుంబానికి దాతలు స్పందించి సాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలపై అవగాహన



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాల పై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ హాజరయ్యారు ప్రధానమంత్రి కుసుమ్ పథకం ఆవశ్యకత దానివల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు అలాగే మండలంలోని చేపట్టిన పలు విద్యుత్ సంస్కరణలు అభివృద్ధి పనులపై అధికారులు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ ప్రభాకర్ రావు ఎంపీడీవో వివేక్ రామ్ ఏ ఈ మోహన్ రెడ్డి ఏవో నవీన్ కుమార్ పలువురు సర్పంచులు రైతులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోంది

– సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 7:** అన్ని విధాలుగా వెనుకబాటుకు గురవుతున్న నాయి బ్రాహ్మణుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం విరక్షత చెబుతుందని నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన జూలూరుపాడులో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చోటు కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని అన్నారు. గతంలో అనేకసార్లు వినతిపత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణ వృత్తిని ముఖ్యమంత్రి గొప్పగా కొనియాడారని, అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల పట్ల ప్రేమ, శ్రద్ధ ఉంటే వెంటనే ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, కార్పొరేషన్‌కు నాయి బ్రాహ్మణ వర్గానికే చెందిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఆ నిధులు నేరుగా నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రమేయం లేకుండా కార్పొరేషన్ ద్వారా పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని, వృత్తి ఆధారిత సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కడియాల సత్యనారాయణ హెచ్చరించారు.

## ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది అకస్మాత్తుగా వచ్చిన ఈ గాలి దుమారానికి ప్రజా జీవనం అస్తవ్యస్తమయింది మండల పరిధిలోని నల్లబల్లి ములకపాడు లక్ష్మీ ్మనగరం దుమ్ముగూడెం తదితర గ్రామాల లో అకస్మాత్తుగా గాలి దుమారం లేచింది ఈ గాలి దుమ్మారతో పలు వృక్షాలు రేకులు షెడ్లు నేలకొరిగాయి గాలి దుమ్మార తోపాటు వర్షం పడింది అనేకమంది రైతులు కల్లం లోనే వడ్లను ఆరపెట్టుకున్నారు ఆర పెట్టిన ఒడ్లు కూడా వర్షానికి తడిసి ముద్దయ్యాయి అలాగే మిర్చి రైతులకు కూడా ఈ గాలి వర్షం నష్టాన్ని తెచ్చిపెట్టింది భారీగా వచ్చిన గాలి దుమారానికి విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది.

## బంజర్ భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో రైతులకు ఆదాయం

- కొత్తగూడెం డివిజన్ కమర్షియల్ ఏఈ మోలిక





చంద్రుగొండ ప్రభాతవార్త :

వ్యవసాయానికి ఉపయోగంలో లేని భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని విద్యుత్ శాఖ కొత్తగూడెం డివిజన్ కమర్షియల్ ఏఈ మోలిక అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చంద్రుగొండలోని రైతువేదికలో విద్యుత్శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుసదస్సులో ఆమె పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సౌరశక్తి ఆవశ్యకత, సౌరశక్తి ద్వారా కాలుష్య రహిత విద్యుత్తు గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకాన్ని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఇన్చార్జీ ఏఈ రామ్ నితిన్ రెడ్డి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, లైన్మెన్ సతీష్, సర్పంచులు, విద్యుత్తుశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం

**బిజెపి జాతీయ నాయకులు పొంగలేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు**

**వైరా టౌన్ మే 7 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలు నెరవేర్చటంలో విఫలమైందని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్ర సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా ఇన్చార్జ్, బి భాగ్యరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం ఎన్నికలలో ఇచ్చిన ఉచిత హామీలు నేటికీ నెరవేరలేదని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం అని ఎద్దేవా చేశారు. కమీషన్ల కాంట్రాక్టర్ల కోసమే మంత్రులుగా పని చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. దాని ప్రభావంతో ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ పుదుచ్చేరి అస్సాం అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించిందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పిఎంకె డీఎంకే లెఫ్ట్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రధాని మోడీ దేశంలో సుపరిపాలన అందిస్తున్నారని అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుండి వేలకోట్ల రూపాయలు నిధులు అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల నాటికి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు,జిల్లా నాయకులు శ్యామ్ రాథోడ్, పట్టణ అధ్యక్షుడు మనుబోతు వెంకటకృష్ణ,రూరల్ అధ్యక్షుడు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేత

**ఏన్కూరు,మే 07, ప్రభాత వార్త :**

మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర ఐకెపి వీఓఏ జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐకెపి కార్యాలయంలో ఏపిఎం శ్యామ్ కుమార్ కు సమ్మె నోటీసుతో కూడిన వినతి ప త్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వీఓఏల జేఏసీ నాయకులు మాట్లాడుతూ..గ్రామీణ పేదల అభివృద్ధి కోసం ని రంతరం సేవలందిస్తున్న తమను ప్రభుత్వం పూర్తిగా నిరక్ష ్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో సంవత్స రా లుగా తక్కువ వేత నాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత,సరైన వేతనం,సంక్షేమ సౌకర్యాల విషయ ములో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.వీఓఏల ప్రధాన డిమాండ్లలో నెలకు రూ.20 వేల కనీ స వేతనము,ప్రత్యేక హె చ్ఆర్ పాలసీ అమలు,సీసీ సదుపాయాల కల్పన,పెండింగ్ టీఏ బిల్లుల చెల్లింపు,58 సం వత్స రాల వరకు ఉద్యోగ భద్రత వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు.ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పం దించాలని కోరారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మే 18వ తేదీలోపు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తం గా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు.సమ్మెకు ముందు పలు దశల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడు తున్నట్లు వెల్ల డించారు.ఇప్పటికే జిల్లా పీడీలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని,అదేవిధంగా మండల కేంద్రాల్లో ఏపీఎం,ఎంఎస్,వీఓ ఓబీ అధికారులకు సమ్మె నోటీసులు అందజేస్తున్నట్లు తెలిపారు.అలాగే మే 9వ తే దీన స్థానిక ఏ మ్మెల్యేలను కలిసి సమస్యలను వివరించడం జరుగుతుందని,మే13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిర సనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి వీఓఏల ఉద్యమంలో చురుకుగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వీఓఏలు,పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం.

**.15 న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేద్దాం..**

**కొణిజర్ల మే 07ప్రభాత వార్త :**

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం అని వ్యకాస జిల్లా అద్యక్షుడు మెరుగు సత్యనారాయణ డివిజన్ అద్యక్షుడు తాళ్లపల్లి క్రిష్ణ లు అన్నారు. మండల పరిధిలోని లక్షీ ్మ పురం పెద్ద రాంపురం గుబ్బగుర్తి ఆంజనాపురంగద్దలగూడెం తదితర గ్రామాల్లో గురువారం వారు పర్యటించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల15వ తేదీన కలెక్టర్ కార్యలయం వద్ద ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా ఉందని ఈ ధర్నా లో జిల్లా లో ఉన్న ఉపాధి కూలీలంత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్ఆర్ఈజిఎస్ పేరు మార్చి జివిరాంజీ పథకం పెట్టాలని కేంద్రం కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ,రెండు సార్లు ఫోటోలు తీసేవిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించాలని కోరారు. పనిదినాలు పెంచి రోజుకి600 చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస సీనియర్ నాయకులు పూల్లూరి వెంకటేశ్వర్లు ,వ్యకాస మండల కార్యదర్శి చింతపల్లి ప్రసాద్, బాణోత్ హరిచంద్ ,తేజావత్ సీతారాములు, చల్లా వెంకటనారాయణ ,జంగిలి లక్ష ్మయ్య ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## బీరోలులో మండల స్థాయి రైతు వారోత్సవం:

**కుసుం పథకంపై అవగాహన**

**తిరుమలాయపాలెం, మే 07(ప్రభాత వార్త):**

మండలంలోని బీరోలు రైతు వేదికలో బుధవారం మండల స్థాయి రైతు వారోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ, విద్యుత్ శాఖ అధికారులు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి మాట్లాడుతూ "రైతులకు విద్యుత్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే ఈ వేదికపై తెలియజేయాలని, విద్యుత్ శాఖ అధికారులు వాటిని తక్షణమే పరిష్కరిస్తారని" తెలిపారు. అంతేకాకుండా "రైతులు ముందస్తు చర్యలు చేపట్టి, నూతన సాంకేతిక విధానాలైన వ్యవసాయ యాంత్రీకరణను అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించుకుని లాభసాటి వ్యవసాయం చేయాలని" సూచించారు. అలాగే ఎస్ఎంఏఎం పథకం ద్వారా సబ్సిడీపై పంపిణీ చేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాల గురించి, వాటి వినియోగంపై రైతులకు వివరించారు. తిరుమలాయపాలెం, బచ్చోడు ఎలక్ట్రిసిటీ ఏఈలు మాట్లాడుతూ "ప్రధానమంత్రి కుసుం పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయని, ఈ పథకం కింద రైతులు తమ బీడు భూములు, వ్యవసాయానికి యోగ్యం కాని భూములలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి విక్రయించవచ్చుని" వివరించారు. దీనివల్ల ప్రభుత్వంతో పాటు రైతులు కూడా ఆర్థికంగా లాభపడతారని తెలిపారు. భవిష్యత్తులో



వ్యవసాయ పంపుసెట్లను సోలార్ ప్యానల్స్ ద్వారా నడిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), విద్యుత్ శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామం పంచాయతీకి శవ పేటిక బహుకరణ

**నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:**

మంగాపురం తండా గ్రాపంచాయతీకి శవ పేటిక ను గ్రామానికి చెందిన విద్యుత్ సంస్థ డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు బహుకరించారు. గురువారం మంగాపురం తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ సర్పంచ్



ధీరావత్ ఆశోకరాణి ఆధ్వర్యంలో శివపేటికను గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకా ర సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ చివర మజీలీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధీరావత్ కోటేశ్వరరావు శవ పేటిక ను ఉచితంగా అందించారని చెప్పారు. ఎవరి వద్ద చందాలు అడగకుండా గ్రామస్తుల సౌకర్యార్థం పంచాయతీకి కొనుగోలు చేసి అందించటం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారాంపేట సొసైటీ అధ్యక్షుడు దీర్ఘావత్ బాలాజీ, మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, రమణ, మోహన్ రావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సోము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

**నేలకొండపల్లి మే 7 ప్రభాతవార్త:**

భైరవునిపల్లి గ్రామం నందు గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కంఠ



మహేశ్వరస్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, వన మైసమ్మ దేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 9వ ఏది నుంచి 12 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందాలని గౌడ సంఘం ప్రతినిధులు కోరారు. ఈనెల 9 వ తేదీ ఉదయం 6 గంటలకు శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం నుంచి దేవతల విగ్రహాలను ఊరేగింపుగా గ్రామం లోకి తీసుకువస్తారు. ఈ ఊరేగింపులో గౌడ కులస్తుల, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూలు, జలాలతో స్వాగతం పలకాలని నిర్వాహకులు కోరారు.

## మత్స్యరైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

**కూసుమంచి, మే 7 (ప్రభాతవార్త) :**

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్, షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మొదటి రోజు గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనట్లు పాలేరు స్థానం శాస్త్రవేత్త శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు రైతులకు పలు అంశాలపట్ల అవగాహన కల్పించారు.



## పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను సులభంగా అధిగమించవచ్చు

**- టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలలో పోలీసుల పిల్లలకు మంచి మార్కులు**

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, మే 7 ప్రభాతవార్త:




ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మొత్తం 63 మంది పోలీస్ సిబ్బంది పిల్లలు,వారి తల్లీదండ్రులు హాజరయ్యారు.ముందుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు కొంతమంది తమ తల్లీదండ్రుల కష్టాన్ని,భవిష్యత్తులో తాము సాధించాలనుకుంటున్న లక్ష్యాలను వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాన్ని



ఏర్పాటు చేసినందుకుగాను ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తూ తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించాలని పిల్లలకు సూచించారు. పట్టుదల,క్రమశిక్షణ,ఆత్మ స్థైర్యం ఉంటే ఎలాంటి కష్టమైన లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని అన్నారు.జీవితంలో ఎల్లప్పుడూ పాఠాలను నేర్చుకుంటూనే ఉండాలని, ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకొని,దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పోలీస్ కుటుంబంలో పుట్టి పెరిగిన ఎస్పీ బాల్యం నుండి ఐపిఎస్ సాధించే వరకు తన గత స్మృతులను వారితో పంచుకున్నారు.అనంతరం మంచి మార్కులు సాధించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు కుటుంబంలోని విద్యార్థినీ,విద్యార్థులకు ఎస్పీ ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, వన్టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎంటిఓ సుధాకర్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడు గవర్నర్ వ్యవహారం హాస్యాస్పదం

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, మే 7 ప్రభాతవార్త:

తమిళనాడు గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని హాస్యాస్పదంగా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన తమిళనాడు రాష్ట్ర ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి ప్రజలు సృష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు!!?. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి గవర్నర్ వ్యవస్థను పూర్తిగా రాజకీయ మయం చేశారని విమర్శించారు. 20172018 లో గోవా, మణిపూర్, మేఘాలయ,కర్ణాటకలలో జరిగిన పరిణామాలను గుర్తుచేశారు. అప్పట్లో ముందు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చి,తర్వాత అసెంబ్లీలో ఫ్లోర్ టెస్ట్ నిర్వహించారని అదేవిధంగా ఇప్పుడు తమిళనాడులో కూడా విజయ్ కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీవీకే పార్టీకి దాదాపు మెజారిటీ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వడంలో గవర్నర్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారని గవర్నర్



ఈ విధంగా వ్యవహరించడంలో బీజేపీ పాత్ర లేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగ హక్కులు రాజకీయ నాయకులకు మాత్రమే కాదని, ప్రజలకు కూడా తెలుసన్నారు. ఇప్పటికైనా గవర్నర్ విజయ్ కి ప్రభుత్వం ఏర్పాటు చేసే మొదటి అవకాశం ఇవ్వాలని, 108 మంది ఎమ్మెల్యేలతో టీవీకే అతిపెద్ద పార్టీగా నిలిచిందని,విజయ్ మాత్రమే ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు వచ్చారని, మరే ఇతర పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ను కోరనప్పుడు గవర్నర్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్ వ్యవస్థను వాడుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, ధనుంజయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ..

**లక్ష్మీ దేవిపల్లి, మే 7 ప్రభాతవార్త:** ఎద్దుతండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులలో భాగంగా పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో ఉపయోగించుకునేందుకు పారా, గడపార, తట్టలను గ్రామ సర్పంచ్ లావుడ్యా పూర్ణ గురువారం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర్ణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టితో పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా, కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాలు కూడా అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కూలీలు ఇబ్బందులు పడకుండా మట్టి పోవడానికి అనుకూలంగా ఉండేందుకు పారా, గడపార, తట్టలను అందించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, కూలీల పక్షాన నిలబడి పనిచేస్తుందని, గ్రామ అభివృద్ధి మరియు కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో విద్యుత్ శాఖ అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్,మే 07, ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని జగన్నాధపురం రైతు వేదికలో గురువారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై రైతులు, విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గృహజ్యోతి, పీఎంజేయూగా, పీఎంకుసుమ్, ప్రజా బాట వంటి పథకాల వివరాలను అధికారులు వివరించారు. అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ శాఖ అమలు చేస్తున్న భద్రతా చర్యలపై రైతులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో పాల్వంచ మండల ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని పాల్వంచ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.







## పుల్లాయిగూడెంలో వైభవంగా ఆధ్యాత్మిక మహోత్సవాలు

పాల్వంచ రూరల్, మే 7,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పుల్లాయిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఉదయం 7.30 గంటల నుంచి చటుస్నానులు, ఆవాహిత దేవతా హోమములు, విశేష మహాసుదర్శన హోమము, గరుడ మహామంత్ర హోమములు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వశాంతి, సకల శుభసంపదల కోసం జలాధివాస కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం నీరాజన, మంత్రపుష్పములు, తీర్థప్రసాద కార్యక్రమాలు చేపట్టారు.సాయంత్రం వేదపారాయణాలు, మూలమంత్ర హోమములు, అంగహోమములు, స్పర్శహోమములు, కళాహోమములు, ప్రాణాది దశవాయువాస హోమములు, కళాన్యాస హోమములు నిర్వహించారు. అనంతరం ధాన్యాధివాసము, పుష్పాధివాసము కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.ప్రత్యేక పూజలను దర్శించేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ధాన్యాధివాస కార్యక్రమంలో భక్తులు తమ శక్తికొలది ధాన్య సమర్పణలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాత్రి నీరాజన, మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాద గోష్టితో కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



## పాల్వంచలో వివో ఎక్స్క్లూజివ్ షోరూం ప్రారంభం

**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, మే 7 ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో శ్రీ దుర్గా మెగా సెల్ జోన్ ఆధ్వర్యంలో



నూతనంగా ఏర్పాటు చేసిన వివో ఎక్స్క్లూజివ్ షోరూంను ప్రారంభించారు. పాల్వంచ పోలీస్ వెల్ఫేర్ కాంప్లెక్స్ లో బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డీసీఎంస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ఈ షోరూం యాజమాన్యానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహక యాజమాన్యం జలగం వెంకటేశ్వరరావు (పెద్దబాబు), సూరత్ మురళి, సామినేని మణి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు పట్టించుకోని రైతు వ్యతిరేక ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

**- మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

ఎర్రుపాలెం , మే 7 , ప్రభాతవార్త :

మండలంలోని రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. రైతుల కష్టాలు పట్టించుకోని ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి స్పందించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల నుంచి వడ్లు, మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని పెద్ద ఎత్తున ప్రకటనలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి చర్యలు కనిపించడం లేదన్నారు. రైతులు నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద పంటలను పోసి ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మొక్కజొన్న రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా మారిందన్నారు. ఒక ఎకరానికి 40 నుంచి 50 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుండగా, ప్రభుత్వం మాత్రం 25 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు. మిగిలిన పంటను రైతులు తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా రైతులు మొక్కజొన్నలను రోడ్లపైన, కొనుగోలు కేంద్రాల్లో పోసి ఉంచినా అధికారులు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం బస్తాలు ఇవ్వాలి, కాటాలు వేయాలి, లారీలు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాల్సి ఉండగా, రైతులే తమ సొంత డబ్బులతో బస్తాలు కొనుగోలు చేసి, కాటాలు వేయించుకుని, టన్నుకు రూ.800 వరకు లారీ కిరాయి చెల్లించి పంటను తరలిస్తున్నారని విమర్శించారు. ట్రాన్స్‌పోర్ట్ సమస్యల వల్ల మార్కెట్ యార్డుల్లో ధాన్యం, మొక్కజొన్న కుప్పలుగా పేరుకుపోయి నాణ్యత దెబ్బతింటోందన్నారు.



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్నలకు క్వింటాల్‌కు సుమారు రూ.150 వరకు నష్టం వస్తున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. రైతుల కష్టార్జిత ఫలితాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని విమర్శించారు. ఇక వడ్ల కొనుగోలు పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిల్లర్లు క్వింటాల్‌కు 10 కిలోల వరకు కటింగ్ చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర రాక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతు బంధు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి చివరకు సన్న వడ్లకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి రైతుల కష్టాలను గుర్తించి వెంటనే ధాన్యం మరియు మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని, లారీలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శీలం కవిత, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, మాజీ సర్పంచులు కోట శ్రీనివాసరావు, షేక్ బహదూర్, శీలం కృష్ణారెడ్డి, గోపవరం సర్పంచ్‌తో పాటు పార్టీ నాయకులు తిరుపతిరావు, బొర్రా నరసింహారావు, దుద్దుకూరి లింగయ్య కాలసాని వెంకటనారాయణ, గుర్రాల రవి, అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రసాద్ రెడ్డి, వేణు, వెంకటరెడ్డి, వసంత్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీకి బోనకల్ మండల ప్రజల విజ్ఞప్తి

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బోనకల్ రైల్వే స్టేషన్ సుందరీకరణ కార్యక్రమం పూర్తయిన తరువాత కూడా ఈ స్టేషన్‌లో ఇంకా ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపేజ్, స్థానిక రిజర్వేషన్ కౌంటర్ వంటి సౌకర్యాలు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో బోనకల్ మండలానికి చెందిన ప్రజలు, స్థానిక సంఘాలు, సామాజిక సంస్థలు కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గానికి ప్రతినిధిగా ఉన్న రామ సహాయం రఘురాం రెడ్డి ని కలిసి , బోనకల్ రైల్వే స్టేషన్‌లో శాతవాహనం ఎక్స్‌ప్రెస్, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టేషన్ స్టాపేజ్ కల్పించాలని, అలాగే స్థానికంగా రిజర్వేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేయాలని లిఖిత ప్రతిపాదన పంపించారు. ఈ స్టేషన్‌లో ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపేజ్ ఏర్పడితే వైరా, చింతకాని, బోనకల్ మండలాలతో పాటు ఏపీ రాష్ట్రంలోని జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే బోనకల్ రైల్వే స్టేషన్ సుందరీకరణతో పాటు మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయి కానీ, రైలు సేవల్లో ఎక్స్‌ప్రెస్ స్టాపేజ్, సెట్ల రిజర్వేషన్ కౌంటర్ వంటి సౌకర్యాలు ఇంకా లేకపోవడం ప్రజల్లో మరింత నిరాశను కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ద్వారా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే జోనల్ అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకురావాలని, బోనకల్ ప్రాంతం జనాభా, ప్రయాణ డిమాండ్ నేపథ్యంలో శాతవాహనం ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టేషన్ హాల్ట్, రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు వెంటనే చేపట్టాలని బోనకల్ మండల ప్రజలు స్థానిక ఎంపీ ని కోరారు.. స్థానిక ఎంపీ ఈ అంశంపై స్పందించారు.. ఈ కార్యక్రమం లో బోనకల్ ఆర్య వైశ్య అధ్యక్షులు చెడె వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బోనకల్ ఆర్య వైశ్య సభ్యులు వల్లపోతు గోపి, చెన్నా సుధీర్, చెన్నా భాను, గెల్లాఉదయ్, అనుమోలు చంద్రశేఖర (చిరునోముల సర్పంచ్)) అనుమోలు వెంకటేష్ (చింటూ), వెచ్చా నాగేశ్వరరావు, కలవల సుబ్బారావు, కొణతాలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికై నిధుల కేటాయింపు

**- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం**

**- నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజలలో ఎంపీ రఘురామిరెడ్డి**

మధిర మే 7 ప్రభాతవార్త:

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన నియోజకవర్గ పరిధిలో రూ.52 లక్షల తో చేపడుతున్న పల అభివృద్ధి కార్యక్రమాల భూమి పూజలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మధిర మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు కేటాయించే నిధుల్లో అత్యధిక భాగాన్ని గ్రామాలు, మారుమూల ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తానని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని, తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మధిర మండలంలో పర్యటించి వంగవీడులో రూ.5 లక్షలు, నిధానపురంలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించగా, సిరిపురంలో రూ.5 లక్షలు మరియు రాయపట్నంలో 5 లక్షల రూపాయలతో



చేపట్టనున్న కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు మొత్తం 12 ప్రాంతాల్లో సుమారు రూ. 52 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పల్లెల్లో ప్రగతి పరుగులకు బాటలు వేశారు. అనంతరం వంగవీడు గ్రామంలో ఇటీవల నీటిలో మునిగి చనిపోయిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పిఎసిఎస్ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, దేవిశెట్టి రంగారావు, టి ఏ సి మెంబర్ ఉమ్మినేని కృష్ణ, అమరవాది సత్యనారాయణరెడ్డి, కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, ఎర్రగుంట రమేష్, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, అద్దంకి రవికుమార్, గొల్ల ఉద్దండయ్య, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, ఐలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, అక్కినపల్లి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి బాలకృష్ణ, ఆయా గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# సోలార్ విద్యుత్ పై అవగాహనా కార్యక్రమం

కల్లూరు, మే 07, ప్రభాతవార్త:



సోలార్ విద్యుత్ వినియోగంపై విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరు లోని రైతు వేదికలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ ఏ డి ఈ రామారావు మాట్లాడుతూ పిఎం జన్ మన్ పథకం, డిఎ జూగా, గృహ జ్యోతి, వెలుగుల జ్యోతి, ఉచిత వ్యవసాయ విద్యుత్, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్, అంగన్వాడీ కేంద్రాలకు, ఉచిత విద్యుత్ కనెక్షన్ ,కొత్త సర్వీసుల కొరకు సర్వీసులను చార్జీల విధానం, వ్యవసాయ సర్వీస్ల మంజూరు, వేగవంతం నిరంతర సేవల పరిరక్షణ, ఉచిత ట్రాన్స్ఫార్మర్ల రవాణా, విద్యుత్ అంబులెన్సులు, పవర్లూమ్స్ నియంత్రికల సామర్థ్యం పెంపు విద్యుత్ అధికారుల, పోలం మరియు ప్రజా బాట, విద్యుత్ ప్రజావాణి, విద్యుత్ వ్యవస్థలోని లోపాలను సరిదిద్దుట, విద్యుత్ సరఫరా కోసం ఇంటర్ లింకింగ్ లైన్లు, రియల్ టైం ఫీడర్, మానిటరింగ్ సిస్టం ఫాల్ట్ ప్యాచెస్ ఇండికేటర్లు కవర్డ్ కండక్టర్ గిరిజన విద్యుదీకరణ ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ స్వయం సహాయక సంఘాలు పీఎం కుసుమ పియం సూర్యగర్ పథకం విద్యుత్ శాఖలో ఉన్న పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ కరపత్రాలను వినియోగదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజాదేవి, మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, బిఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, ఏవో రూపా, మాజీ ఎంపిటిసి అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు మహేంద్ర కుమార్, అఫ్జల్ఆసిఫ్ విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్కే ఫలితాలలో స్టెమ్‌స్పార్క్ అద్భుత ఫలితాలు

ఖమ్మం విద్యా విభాగం మే 7, ప్రభాతవార్త:

జె ఈ ఈ.బి ఆర్కే. 2026 మొదటి బ్యాచ్‌తోనే అద్భుత ఫలితాలు సాధించిన స్టెమ్‌స్పార్క్ విద్యార్థులు స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు నేడు ప్రకటించిన జె ఇ ఇ, బి ఆర్ కె 2026 ఫలితాలలో 468వ ర్యాంక్ సాధించి మొదటి బ్యాచ్‌తోనే సంచలన విజయాలను సాధించి ప్రభంజనం సృష్టించటం జరిగింది.

జేఈఈ.. బి ఆర్ కె వంటి జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షల్లో 75 మంది పరిమిత విద్యార్థులతో మొదటి ప్రయత్నంలోనే మొదటి బ్యాచ్‌తో ప్రతిష్ఠాత్మక బి .. ఆర్ కె ఫలితాలలో అఖండ విజయాలను సాధించింది. స్టెమ్‌స్పార్క్ విద్యార్థులు జాతీయ స్థాయి వివిధ కేటగిరిలలో యం. అశితమయి468, బి.వి.మోహన తారక్ 884, బి.అవినాష్ 993, బి.విహారిక 1910, యం.వర్షిత్ 1966, జె.అంజలీ 1983, సి.హెచ్.గాయత్రి 2178, బి.ప్రవీణ్2234, పి.యన్.అనిరుద్ వర్మ 3267, కె.శ్రీకర్ 3541, యు.సత్యతేజస్విని 4035, యం.తరుణ్ సాయి 4842, వి.జ్ఞానశ్రీ 5112, జి.హర్ష తేజస్విని 5749 ర్యాంకులను




సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ అభినందన కార్యక్రమములో స్టెమ్‌స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. అతి తక్కువ విద్యార్థులతో మొదటి బ్యాచ్‌లోనే జేఈఈ మెయిన్స్ లో 393వ ర్యాంక్ తో పాటు జె ఇ ఇ బి.ఆర్ కె , బి . ప్లానింగ్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యద్భుత ఫలితాలను సాధించడం జరిగింది. భవిష్యత్తులో స్టెమ్‌స్పార్క్ విద్యార్థులకు ఎన్ ఐ టి , ఐ ఐ టి సీట్ల సాధనే లక్ష్యంగా క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన చేస్తామని ర్యాంక్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తులను గుర్తించండి

## - ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా

## అవగాహన కార్యక్రమం

## - డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్



కొత్తగూడెం, మే 7 ప్రభాతవార్త:

ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కొత్తగూడెం, భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మహిళ ఆరోగ్య కార్యకర్తలకు జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో థలసేమియా వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, థలసేమియా ఒక వారసత్వ రక్త సంబంధిత వ్యాధి అని, ముందస్తుగా గుర్తిస్తే సరైన చికిత్సతో బాధితులు ఆరోగ్యంగా జీవించగలరని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లల్లో తరచుగా రక్తహీనత, అలసట, బలహీనత, ఎదుగుదల లోపం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. థలసేమియా వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు రక్త పరీక్షలు అత్యంత అవసరమని తెలిపారు. వివాహానికి ముందు యువతీ, యువకులు థలసేమియా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో పిల్లలకు ఈ వ్యాధి రాకుండా నివారించవచ్చని వివరించారు. గర్భిణీలు కూడా అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు రక్తదానం ప్రాధాన్యత, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, ఉచిత పరీక్షలు మరియు చికిత్సల గురించి అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి థలసేమియా లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించి అనుమానితులను పరీక్షలకు పంపించాలని తెలియజేశారు. "థలసేమియాను ముందుగానే గుర్తిద్దాం – ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని తెలియజేశారు.

### - స్నేహ అవగాహన కార్యక్రమం

స్నేహ అవగాహన కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొని మీ గ్రామాల పరిధిలో గల ప్రజలకు మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని తెలియజేశారు , ప్రజారోగ్య పరిరక్షణ, మహిళా మరియు శిశు సంక్షేమం, అంటువ్యాధుల నియంత్రణ, పోషకాహారం మరియు పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని, ఈ సందర్భంగా గ్రామాలలో, వార్డులలో క్షేత్రస్థాయి ప్రభుత్వ యంత్రాంగం అందరూ కలిసి స్నేహ కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఆరోగ్య కార్యకర్తలు మహిళ ఆరోగ్యం పట్ల ఆరోగ్య విద్య బోధన చేయాలని తెలియజేశారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, సమతుల్య పోషకాహారం, మహిళా సాధికారత, కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణ, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం వంటి అంశాలపై వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, బాలికల విద్య ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ అవసరం, గర్భాశయ క్యాన్సర్ నివారణలో దాని ప్రాధాన్యతను తెలియజేశారు. గ్రామాల్లో ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తించాలని సూచించారు.

### - ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహణ

ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమల పెరుగుదల ప్రాంతాలను నిర్మూలించడం, దోమతెరలు వినియోగించడం వంటి చర్యలను పాటించాలని ప్రజలకు సూచించారు.ఓఆరెస్ పంపిణీ, వేసవి కాలంలో తాగునీటి పరిశుభ్రత, విరేచనాల నివారణ, పిల్లల్లో పోషకాహార లోపం నివారణపై కూడా అవగాహన కల్పించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏఎన్సి పరీక్షలు, టీకాలు, రక్తపరీక్షలు చేయించుకోవడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవడం వల్ల తల్లిశిశు మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. క్షయవ్యాధి (టీబీ) లక్షణాలు, నిరంతర దగ్గు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందుబాటులో ఉందని తెలియజేశారు.

### - ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సేవలు అందించండి...

ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సేవలు అందించడం, పెండింగ్ సర్వేలను త్వరగా పూర్తి చేయడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో సూచించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఈ విన్ పోర్టల్ లో ఎటువంటి పెండింగ్ ఎంట్రీలను అప్డేట్ చేయాలని తెలియజేశారు. వేసవికాలం దృష్ట్యా అత్యవసరమైన పనులు ఉంటే తప్ప ప్రజలు ఎండలో తిరగకూడదని ఉదయం 11 గంటల వరకు పని ముగించుకొని ఇంటికి చేరాలని ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని, ఎక్కువ నీటిని త్రాగడం వలన వడదెబ్బ నుండి రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాందాస్, డాక్టర్ మోహన్, డాక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్ అందజేసిన సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్

చుంచుపల్లి, మే 7 ప్రభాతవార్త:



యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఎన్కే నగర్ (బాదావత్ తండా)లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్ తండా యువతకు క్రికెట్ కిట్ను అందజేశారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి ఆరోగ్యంగా, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షి ంచారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా సురేష్, రఘు, నికోలస్, రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే బాదావత్ తండా యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ యువత సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - ఆసుపత్రులు,డయాగ్నస్టిక్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరి...

## - ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 7 ప్రభాతవార్త:




ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పీసీపిఎన్డీటీ) చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, , పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్వో నాగలక్ష్మి, బేబీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

## - విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్లు

## - వరదలు, అటవీ ప్రమాదాల నియంత్రణపై

## ఎన్డిఎంఏ వీసీ పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 7 ప్రభాతవార్త:




జిల్లాలో వరదలు, అటవీ ప్రాంతాలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ల నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, అటవీ ప్రమాదాల నియంత్రణపై జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్తో కలిసి ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ... జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్లు నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షి ంచాలని సూచించారు.ఇటీవల వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ సమయంలోనే భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, అగ్నిప్రమాదాల వల్ల అటవీ ప్రాంతాలు నష్టపోతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే అటవీ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల సమయంలో పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్ఓపీ) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో మాట్లాడుతూ... గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు, తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనా విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వరదలు, అటవీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా సమగ్ర మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, సీపీఓ సంజీవరావు, మిషన్ భగీరథ అధికారి తిరుమలేష్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు, డి సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్స్ రక్తదాన శిబిరం

**ఖమ్మం వైద్య విభాగం, మే 7(ప్రభాతవార్త):**
ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలస్సేమియా, రక్తహీనత తో బాధపడుతున్న అనేకమంది రోగులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో నర్సింగ్ ఆఫీసర్స్ ఈ బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ సూపరింటెండెంట్ ఎం. నరేందర్ గారు ప్రారంభించి, సేవకి మారుపేరుగా చెప్పుకునే నర్సింగ్ సిబ్బంది ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారని, వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ కీర్తిక మరియు వాళ్ళ హస్బెండ్ మోహన్ సాయి రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ .రాజేంద్రప్రసాద్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ . నీతిక, డాక్టర్ . నజీర్, నర్సింగ్ సూపరింటెండెంట్స్ రత్నకుమారి, రోజమ్మ, పద్మ, లక్షి  ్మ మరియు అమెలియా మేరీ, ల్యాబ్ టెక్నీషియన్ నందగిరి, టి ఎన్ ఓ ఏ తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం



జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ మరియు వైస్ ప్రెసిడెంట్ యు రవికుమార్ జనరల్ సెక్రెటరీ వీరేష్ మరియు ట్రెజరర్ మాధవ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్ ,మరియు జాయింట్ సెక్రెటరీ వసుమతి ,ఆరిఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొమ్ము నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇస్సాక్ జాయ్ ,కన్వీనర్ నర్మదాసు లావణ్య మరియు లీగల్ అడ్వైసర్లు మరియు ధనమ్మ భవాని ,ఉమా ,కళ్యాణి ,రాజేశ్వరి మరియు ఈసీ మెంబర్లు పృథ్వీ రాజ్ ఝాన్సీ మరియు నర్సింగ్ ఆఫీసర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అందుబాటులో వంశపారంపర్య క్యాన్సర్లలకు టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ చికిత్స

**- ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల**

**ఖమ్మం వైద్య విభాగం, 7(ప్రభాతవార్త):** హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో వంశపారంపర్య క్యాన్సర్లలకు టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్స అందుబాటులో ఉన్నాయని ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల తెలిపారు. గురువారం ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల తీరులో మనం ఒక గణనీయమైన మార్పును చూస్తున్నాము. పొగత్రాగనివారు మరియు యువకులు అధిక సంఖ్యలో ఈ వ్యాధి బారిన పడుతున్నారు. జన్యుపరమైన కారకాలు ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎన్.జి.ఎస్ మరియు పీసీర్ వంటి అధునాతన రోగ నిర్ధారణ పద్ధతులు అలాగే టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సల రాకతో మనం ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన, ప్రభావవంతమైన చికిత్సా విధానాలను అందించగలుగుతున్నాము . ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేయడం వల్ల లక్షణాలు కనిపించక ముందే ప్రమాదంలో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు తద్వారా చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయి అని అన్నారు. అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్కు చికిత్సా విధానాలు



సాంప్రదాయ కీమోథెరపీని దాటి అభివృద్ధి చెందాయి. నేడు టార్గెటెడ్ థెరపీ మరియు ఇమ్యునోథెరపీ అనేవి మనుగడ రేట్లను జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా రోగులకు కొత్త ఆశను అందిస్తున్నాయి. టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపై దృష్టి సారిస్తుంది. అయితే ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఒకప్పుడు సాంప్రదాయ చికిత్సా పద్ధతులు పరిమితంగా ఉన్న అధునాతన దశలలో ఈ చికిత్సలు ప్రత్యేకంగా మన సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు, నాగార్జున, బాల కృష్ణ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం, మే 07, (ప్రభాతవార్త):** జిల్లాలో నిర్వహించనున్న



ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మే 13 నుండి ప్రారంభమయ్యే పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల దగ్గర జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రశ్నపత్రాల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం 10,344 మంది, ద్వితీయ సంవత్సరం 3562 మంది మొత్తం 13906 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఐఈఓ కె. రవిబాబు, డిఈసి సభ్యులు ఎం సింహాచలం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, టిజిఎన్పిడిసీఎల్, ఆర్టీసీ, గురుకుల డిసిఓ, ఆర్సిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను కలుపుకొని మేయర్ స్థానమే లక్ష్యంగా ముందుకు సాగాలి: గుండాల కృష్ణ

**గాంధీచౌక్, ప్రభాతవార్త:** మున్నూరు కాపులు రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానమే లక్ష  ్యంగా బీసీ లను కలుపుకొని ముందుకు సాగాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ సూచించారు. మున్నూరు కాపు కులస్థుల సమావేశం కృష్ణ నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మున్నూరు కాపులకు ఛైర్మన్ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రమ శక్తి అవార్డు కు ఎంపికైన కొత్తా సీతారాములు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కనకం జనార్ధన్, సంఘం నాయకులు మెంతుల శ్రీశైలం, మలిశెట్టి వెంకటేశ్వర్లు మూలగొండ్ల శ్రీహరి ఉప్పు మోహన్ రావు ఎర్ర అప్పారావు నరాల సత్యనారాయణ నరసింహారావు అల్లం వీరభద్రం పగడాల మోహన్



రావు తోట శేఖర్ కనకం భద్రయ్య మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజావాణి

**- వినతులు స్వీకరించిన డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని పలు సమస్యలపై 46 దరఖాస్తులు అందజేశారని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకొంటామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. అనంతరంఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరాన్ని ఆధ్యాత్మిక కేంద్రం గా మార్చటానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఎనలేనిదని కొనియాడారు. ఖమ్మం నగరాన్ని చిన్న తిరుమల గా మార్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిని ఆలయం నిర్మించవలసినదిగా కోరిన వెంటనే దేవస్థాన కమిటీ వారు ఆమోదించినారని ఆ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,దేవస్థాన కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా నూతనంగా సుడా ఛైర్మన్ గా నియమించబడిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు విచ్చేసిన సందర్భంగా శ్రేణులు బాణాసంచా కాల్చి, పూలతో స్వాగతం పలికినారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు శ్రేణులతో కలిసి పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. నా చిరకాల మిత్రుడు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని సుడా ఛైర్మన్ గా నియమించిన సందర్భంగా పువ్వాళ్ళ కు అభినందనలు తెలిపారు, ఈ నియామకానికి సహకరించిన టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు, అదేవిధంగా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా ఎన్నికైన మహ్మద్ ఖాదర్ అలికి అభినందనలు తెలిపారు, అదే విధంగా పదవీకాలం ముగుస్తున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ముక్తార్ జోహారా కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ ఐదు సంవత్సరములు ప్రజల కొరకు వారు చేసిన కృషి మరువలేనిదని ముందు ముందు వారు ప్రజాక్షేత్రంలో ప్రజలకు మరింత చేరువ కావాలని తద్వారా ప్రజల మన్ననలు పొందుతూ మరెన్నో మంచి పదవులు పొందాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామినేని వెంకటయ్య, వనం ప్రదీప్త చక్రవర్తి(బాబు), జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు తూములూరి లక్షీ  ్మ నరసింహారావు, మలీదు హైమావతి, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కిలారు అనిల్ కుమార్, దొడ్డా పుల్లయ్య, ప్రభావతిరెడ్డి, కంచర్ల వెంకటనర్సయ్య, పులిబండ్ల చిట్టిబాబు, మూడుముంతల గంగరాజు యాదవ్, బండి మాధవరావు, లక్ష  ్మయ్య, రంగా జనార్ధన్, దామా స్వరూప, ఇజ్జగాని శ్రీలత, బ్రహ్మారెడ్డి, పాటి నర్సయ్య, ప్రతిభారెడ్డి, లక్షీ  ్మ, భవాని తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07:**
విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మేడే వారోత్సవాల్లో భాగంగా లేబర్ కమిషన్ ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు యువతకు ప్రభుత్వం కల్పించే అవకాశాలను గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికులు, నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం అనేక పథకాలను కల్పిస్తుంది అన్నారు. అందులో భాగంగానే ఈ శ్రమ కార్డు, ఎలా పొందాలని విషయాల గురించి తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల కోసం



ఐటిఐ, ఏటీసీ ల లో శిక్షణ పొందిన విద్యార్థులకు జర్మన్ వంటి ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి, ఏ టి ఓ ఎం శ్రీనివాసరావు,ఏ నర్సయ్య ఏటిసి మాస్టర్ ట్రైనర్ పూర్ణచంద్రరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి సోలార్ వినియోగం కీలకం

**- మణుగూరు ఏడిఈ ఉమామహేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07:**
రైతుల ఆర్థికాభివృద్ధికి సోలార్ వినియోగం కీలకమని, భవిష్యత్తులో ప్రతి గ్రామం విద్యుత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మణుగూరు విద్యుత్ శాఖ ఏడిఈ ఉమామహేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని గుట్ట మల్లారం రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 కార్యచరణలో భాగంగా వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాల అనుసంధాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు కేంద్రం ప్రభుత్వం పీఎం సూర్యఘర్ ముఫ్ మజిలీ పథకం ద్వారా సోలార్ పవర్ అనేది ఎక్కువమంది పెట్టుకునేలా సబ్సిడీలు ఇస్తుందన్నారు. సౌరశక్తి ఉత్పత్తి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు కరెంటు వ్యయం తగ్గుతుందన్నారు. ఇంటిపై 3కిలో వాట్ల సోలార్ ప్లేట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ ఇస్తుందన్నారు. అదేవిధంగా



రైతులు తమ వ్యవసాయ భూముల్లో రెండు మోటార్ల సామర్థం గల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని, విద్యుత్ ఉత్పత్తి చేసి , అవసరానికి మించి మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వానికి విక్రయించి ఆదాయం పొందవచ్చునన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి కూడా సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు విద్యుత్ శాఖ రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఏర్పడిన టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు , ఉపసర్పంచులు, రైతులు, విద్యుత్ శాఖ అధికారులు జి. సర్వేశ్వరరావు, మధుసూదన్ రావు, శంకర్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే పాయం

**- రెండు లక్షల 40 వేల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 07:**
మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అమరనేని సీతారామయ్య కుమారుడు కాలు నరాల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. వైద్యానికి చాలా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పటంతో నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక స్తోమత లేక పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి సమస్య విన్నవించడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రెండు లక్షల 40 వేల రూపాయల ఎల్ఓసీ ని మంజూరు చేసి గురువారం మణుగూరు లో సీతారామయ్యకు



అందజేశారు. తక్షణమే స్పందించి తమ కుమారుడు వైద్యానికి సహాయం చేసిన ఎమ్మెల్యే పాయం కు సీతారామయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సేవలను అందించటమే లక్ష్యం

**- విద్యుత్ ప్రమాదాలను తగ్గించటం కోసం ఐక్యంగా ముందుకు వెళ్దాం**

**- విద్యుత్ భద్రత శాఖతో పాటు ప్రతీ పౌరుడి బాధ్యత**

**- విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ మణిదీప్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 07:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా



మల్లెలమడుగు గ్రామంలోని రైతు వేదికలో జరిగిన విద్యుత్ భద్రత అవగాహన సదస్సులో అశ్వాపురం విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ మణిదీప్ అక్కడి రైతులు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ భద్రత ప్రమాణాలపై పూర్తి అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని విద్యుత్ భద్రత అనేది కేవలం శాఖ బాధ్యత మాత్రమే కాదని అది ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. చిన్న నిరక్ష ్యల్లి కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారి తీయవచ్చునన్నారు. విద్యుత్‌కు సంబంధించిన ఏ ప్రమాద సూచన గమనించినా ఆలస్యం చేయకుండా వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను తగ్గించటమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు వెళ్దామని, నాణ్యమైన విద్యుత్ అందించటమే తమ లక్ష్యమని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రోజు 24 గంటలు అందు బాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912కు వెంటనే సంప్రదించాలని వినియోగదారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సంతకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం

**- మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 07:**
మొండికుంట గ్రామ పంచాయతీ లో ప్రతి శనివారం నిర్వహిస్తున్న వారాంతపు సంత కు వచ్చే వ్యాపారస్తుల ,ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య ప్రత్యేక శ్రద్ధతో అన్ని వసతులు సమకూర్చుతున్నారు. సంత ప్రాంగణంలో లైటింగ్ వ్యవస్థ ను మెరుగు పరిచారు. సంత ప్రాంగణానికి సమీపంలో పాత గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద ఉన్న టాయిలెట్ల ను మరమ్మతులు చేపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ మొదటి వారం సంత ప్రారంభం లోనే విజయవంతం అయిందని, ఈ సంతలో పాల్గొనటానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారస్తులకు, ప్రజలకు అందుబాటులో టాయిలెట్స్ ను మరమ్మత్తు చేపించి అందుబాటులో ఉంచామని, సంత ప్రాంగణంలో లైటింగ్ వ్యవస్థను మెరుగుపరిచామని, ఎక్కడికక్కడ పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎక్కడ కూడా ఏ చిన్న లోటు పాట్లు జరగకుండా పంచాయతీ పాలకవర్గం సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారని వారు తెలిపారు.




# వరి,పత్తి రైతులు తప్పని సరిగా క్రాప్ బుకింగ్ చేసుకోవాలి

**- మణుగూరు ఏవో రాహుల్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07:**
ప్రతి వరి, పత్తి రైతు తమ ధాన్యాన్ని,పత్తిని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలంటే, ముందస్తుగా క్రాప్ బుకింగ్ చేయించుకోవడం తప్పనిసరిఅని మణుగూరు ఏవో రాహుల్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరుల తో మాట్లాడారు. క్రాప్ బుకింగ్ చేయించిన రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పీ, బోనస్ వర్తిస్తుందని అన్నారు. అందువల్ల ఎన్డీఎస్ రైతులు తమ సంబంధిత ఏ ఈ వో వద్దకు వెళ్లి రైతులు ఆలస్యం చేయకుండా తప్పనిసరిగా తమ పంట వివరాలను వద్ద నమోదు చేయించుకోవాలఅన్నారు. క్రాప్ బుకింగ్ చేయించుకోని రైతులు భవిష్యత్తులో ఎం ఎస్ పీ, బోనస్, ధాన్యం కొనుగోలు సదుపాయాలకు అర్హులు కారని అన్నారు. ముఖ్యంగా మండలంలోని అన్ని వరి ప్రొక్యూర్మెంట్ సెంటర్ (పీపీసీ ) ఇన్‌చార్జీలు, పాక్స్, డీసీఎం ఎస్ సంస్థల సీఈఓ లు, పీపీసీ కేంద్రాలకు వచ్చే రైతులకు తెలియజేయాలని అయన తెలిపారు.


# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07:**




విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మేడే వారోత్సవాల్లో భాగంగా లేబర్ కమిషన్ ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు యువతకు ప్రభుత్వం కల్పించే అవకాశాలను గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికులు, నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం అనేక పథకాలను కల్పిస్తుంది అన్నారు. అందులో భాగంగానే ఈ శ్రమ కార్డు, ఎలా పొందాలని విషయాల గురించి తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల కోసం ఐటిఐ, ఏటీసీ ల లో శిక్షణ పొందిన విద్యార్థులకు జర్మన్ వంటి ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి, ఏ టి ఓ ఎం శ్రీనివాసరావు,ఏ నర్సయ్య ఏటిసి మాస్టర్ ట్రైనర్ పూర్ణచంద్రరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07:** మణుగూరు మండలం అశోక్ నగర్ లోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో అదే గ్రామానికి చెందిన సతీష్ గురు స్వామి ఆధ్వర్యంలో భక్తులకు వేసవి నేపథ్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతి గురువారం బాబా భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దోసపాటి నాగేశ్వర రావు, చక్కా బాలకేశవ రావు , ఆలయ అర్చకులు వీ ఎస్ పవన్ కుమార్ శర్మ, ఆలయ గుమస్తా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, మే 7 (ప్రభాతవార్త):*

రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళిక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంను నియోజకవర్గ పరిధిలోని గండుగులపల్లి రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు రైతులకు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగ అభివృద్ధి సబ్సిడీ ద్వారా అందిస్తున్న రుణాలు యాంత్రికరణ పనిముట్ల సరఫరా గురించి రైతులకు వివరించారు విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న గృహజ్యోతి 24 గంటల ఉచిత కరెంట్ నూతనంగా చేపట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల ప్రయోజనాలను వివరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని గ్రామీణాభివృద్ధి రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బాబురావు, జిల్లా విద్యుత్ అధికారి మహేందర్, రెండు శాఖల ఉన్నతాధికారులు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు రైతులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## IIన హిందూ ధర్మ సమ్మేళనం విశిష్ట అతిథిగా రాధా మనోహర్ దాస్

### ముఖ్య వక్తగా ఫణి భట్ల రాజేశ్వర శాస్త్రి పాల్గొననున్నారు.

*దమ్మపేట రూరల్ మే 7 (ప్రభాతవార్త) :*

మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళనం ఈనెల 11వ తేదీ సాయంత్రం శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ హిందూ సేన దమ్మ పేట వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాధ మనోహర్ దాస్ స్వామీజీ, ముఖ్య వక్తగా ఫణి భట్ల రాజేశ్వర శాస్త్రి హాజరుకానున్నారు. హిందూ సమ్మేళనం అనేది హిందూ ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక పునర్జీవనం, సమాజంలో ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ పాల్గొనాలని, శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ హిందూ సేన ఆధ్వర్యంలో ప్రతి హిందూ బంధువు గడప గడపకు వెళ్లి ఆహ్వానిస్తున్నారు. హిందువులను ఒకే వేదిక పైకి తీసుకురావడం, హిందూ సంప్రదాయాలను కాపాడుకోవడం వంటి ముఖ్య ఉద్దేశంతో హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హిందూ బంధువులకు విజ్ఞప్తి చేశారు.



## కార్యాలయంలో రికార్డులు దొంగతనం జరగడం బాధాకరం: సర్పంచ్

*దమ్మపేట, మే 7 (ప్రభాతవార్త):*

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఫైళ్ల అపహరణ చేసిన వారు ఎంతటి వారైనా వారిని శిక్షించాలని సర్పంచ్ పగడాల రమాదేవి పేర్కొన్నారు. గురువారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయం తాళాలు పగలగొట్టి దొంగిలించే వారు రేపు ఇంకా విలువైన వాటిని దొంగిలించడానికి వెనుకాడరని, ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకునేవిధంగా కార్యదర్శి బండి అనంత కుమార్ కి పాలకవర్గం తరపున తెలియజేశామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దారా రమేష్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, దాసరోజు సరిత, బద్దె వెంకటలీల, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి పాల్గొన్నారు.



## పేటలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలు పాటించని వారికి నోటీస్‌ల జారీ

*అశ్వారావుపేట రూరల్, మే 7 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ గురువారం మండల కేంద్రం అశ్వారావుపేటలో హోటళ్లు, ధాబాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లు, ధాబాలలో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాల నిల్వ విధానం, వంటశాలల నిర్వహణ, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు, సిబ్బంది ఆరోగ్య ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీలలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్2006 ప్రకారం మొత్తం 5 యాక్ట్ నమూనాలు, 12 సర్వైలెన్స్ నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించారు. నిబంధనలు పూర్తిస్థాయిలో పాటించని హోటళ్లు, ధాబాల నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారికి ఒక వారం గడువు ఇచ్చి, తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని ఆదేశించారు. గడువులోగా లైసెన్సులు పొందని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగదారులకు అందించాలని సూచించారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీలలో డిజిగ్నేటెడ్ ఆఫీసర్ దినేష్ పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

*దమ్మపేట, రూరల్ మే 7 (ప్రభాతవార్త):*

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరుగుదల కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మొద్దులగూడెం ఎన్టీఆర్ రింగ్ సెంటర్లో దగ్ధం చేశారు. సందర్భంగా సిపిఎం పార్టీ దమ్మపేట మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై పెను భారం మోపుతుందని గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ :900 నుంచి రూ:3000 పెంచినందుకు నిరసనగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. తక్షణం పెంచిన గ్యాస్ సిలిండర్ల రేట్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, గ్రామ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య, నరకుల వెంకటేశ్వరరావు, కూచిపూడి రవి, ఎస్.కె నవీ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పామాయిల్ సాగుపై అవగాహన

*అశ్వారావుపేట అర్బన్, మే 7 (ప్రభాతవార్త):*

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక రైతు వేదికలో డీన్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో డాక్టర్ శిరీష మాట్లాడుతూ అంతర్ పంటలు వాటి లాభాలు, వేసవిలో పామాయిల్ సాగులో ప్రధానంగా నీటి యాజమాన్యం గురించి తెలిపారు. అధిక మోతాదులో యూరియా వాడకం నివారించాలని, పురుగు ఉద తి తెలుసుకొని సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరిలో మార్కెట్‌లో గిరాకి ఉన్న వరి రకాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, ఐడిఓ వెంకటరత్నం, సర్పంచ్‌లు, కళాశాల విద్యార్థులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

*అశ్వారావుపేట రూరల్, మే 7 (ప్రభాతవార్త):*

ఈనెల 27న బక్రీద్ పర్వదిన నేపథ్యంలో భాగంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహిచారు. సిఐ నాగరాజు ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు తదితరులతో సమావేశ నిర్వహించి బక్రీద్ పండుగను సామరస్య పూర్వకంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించినారు. ఈ సమావేశంలో అశ్వరావుపేట ఎసఐ యయాతి రాజు, అఖిల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైరాలో వైన్ షాపుల సిండికేట్ దందా

### అధిక ధరలతో బెల్ట్ షాపులకు విక్రయాలు

### బెంబేలెత్తుతున్న మద్యం ప్రియుల జేబులకు చిల్లు

### అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

వైరా మే 7 (ప్రభాతవార్త)

వైరా మండల పరిధిలోని అధికారిక వైన్ షాపులు, అనధికారిక బెల్ట్ షాపుల నిర్వహణ, వాటి వల్ల సామాన్యుల జీవితాలపై పడుతున్న ప్రభావంపై కథనం వివరాల్లోకెళితే. గ్రామాల్లో "బెల్ట్" మత్తు: వైన్ షాపుల అక్రమ దంద పల్లెల్లో మద్యం అడ్డగోలు దోపిడీలైసెన్స్ పొందిన వైన్ షాపులు నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే ఉండాలి. కానీ, ఆ షాపుల యజమానులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి గ్రామాల్లో, తండాల్లో, కిరాణా షాపులు, బడ్డీ కొట్టుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. వీటినే "బెల్ట్ షాపులు" అంటారు. ఎమ్మార్పీ ధరలకు ఖ్రటాప్ఖి:అధిక ధరలు: బాటిల్ పై ఉన్న ఎమ్మార్పీ ధర కంటే క్వార్టర్ బాటిల్ పై ..20 నుండి ..50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అక్రమ సిండికేట్: వైన్ షాప్ యజమానులు, బెల్ట్ షాప్ నిర్వాహకులు కుమ్మక్కై, పాపులర్ బ్రాండ్లను, బీర్లను గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. ఎక్సైజ్ అధికారుల నిరక్ష య్లం (మామూళ్ల మత్తు):ఏడాదికి వేల సంఖ్యలో బెల్ట్ షాపులపై కేసులు నమోదవుతున్నా, వాటి నిర్వహణ ఆగడం లేదు. మామూళ్ల మత్తులో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని బాహాటంగా విమర్శలు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో (ఉదాహరణకు ఖమ్మం, జిల్లాలో) ఒక్కో మండలంలో 100200 పైగా బెల్ట్ షాపులు ఉన్నట్లు అంచనా. సామాన్యుడిపై ఎంత ప్రభావం పడుతుందో ఆలోచించాలి

.కూలీల దోపిడీ:

రోజువారి కూలీలు, పేదలు తమ సంపాదనను మద్యం కోసం ఖర్చు చేస్తున్నారు. కుటుంబాల చిన్నాభిన్నం అవుతున్న గాని గ్రామాలు మత్తులో జోగుతుండటంతో కుటుంబ కలహాలు, యువత పెడదోవ పడుతున్నారు. బెల్ట్ షాపుల అక్రమ దందా వెనుక గుడుంబా తయారీ కూడా పెరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజల ఆందోళబెల్ట్ షాపులను మూసివేయాలని కోరుతూ మహిళలు, గ్రామస్తులు స్వచ్ఛందంగా పోరాటాలు చేస్తున్నా, అక్రమ దందా మాత్రం యథేచ్ఛగా సాగిస్తున్న వైన్ షాప్ యజమానులపై ఎక్సేంజ్ శాఖ ఏం చర్యలు తీసుకుంటుందో చూడాలి మరి అంటున్న ప్రజలు.




# సౌర విద్యుత్ తో అదనపు ఆదాయం

### మండల విద్యుత్ శాఖ ఏఈ ముడితే ఉమాకాంత్

ఏన్కూరు,మే07, ప్రభాత వార్త:

సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో వినియోగంతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని మండల విద్యుత్తు శాఖ ఏఈ ముడితే ఉమాకాంత్ అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని రైతు వేదిక భవనంలో రైతు వారోత్స వా ల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా..విద్యుత్ శాఖకు సంబంధించి వ్యవసాయ క్షేత్రాలుసౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటు అనే అంశాలపై వారో త్స వాల్లో భాగంగా విని యోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ ఏఈ ముడితే ఉ మాకాంత్ రైతులకు విద్యుత్ శాఖకు సంబంధించిన పలు అంశాలను ఆయన వివరించారు. సౌర విద్యుత్ పై విని యోగదారులకు ప్రభుత్వం అందించే రాయితీ,గృహ జ్యోతి,పీఎం కుసుమ్,పీయం సూర్య ఘర్,పలు పథకాలపై వి నియోగదారులకు ఆయన అవగాహన కలిగించారు. రైతులకు కేంద్రరాష్ట్ర ప్ర భుత్వాలు కల్పి స్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పీఎం కుసుమ్ ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్తన్ మ హా బియాన్ పథకం ద్వారా సోలార్ పంపుల ఏర్పాటుకు మరియు ప్లాంట్ల ఏర్పాటుకు సబ్సిడీ అందుతుందన్నారు. రైతులు తమ బీడు భూముల్లో లేదా పంటకు పనికిరాని భూముల్లో 500 కె డబ్ల్యూ నుండి 2 ఎం డబ్ల్యు సామర్థ్య ము వరకు సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొని, విద్యుత్తును డిస్కములకు అమ్మి అదనపు ఆదాయం పొందవ చ్చు అన్నారు. సౌర విద్యుత్ తో నడిచే పంప్ సెట్ ల ద్వారా నీటిపారుదల ఖర్చు తగ్గుతుంది అన్నారు. 33/11 కె.వి ఉప కేంద్రాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములకు ప్లాంట్ ఈ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక మెగా ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 3.5 నుండి నాలుగు ఎకరాల భూమి అవసరం అన్నారు. మోడల్ సోలార్ విలేజెస్ పీ ఎం కుసుం కాంపోనెంట్ 1. కాంపోనెంట్ 2 స్కీముల గురించి టి.జీ.యన్ పీ.డీ.సీ.ల్ విద్యుత్ శాఖలోని భద్రత,వా టి ప్రయోజనాల గురించి ఆయన వివరించారు. ఇప్పటి వరకు పీయం సూర్య ఘర్ స్కీమ్ ద్వారా 80 కనెక్షన్లు,ఎస్ టి ఫార్మర్స్ ప్రాజెక్టు ద్వారా మూడు కిలోమీటర్ల లైను గంగుల నాచారం వరకు వేయడం జరిగిందని ఆయన అన్నా రు. అగ్రికల్చర్ సర్వీసులు 80 క నెక్షన్లు రిలీజ్ చేశామని ఆయన తెలిపారు. శ్రీ రామగిరి గ్రామపంచాయతీలో 249 సోలార్ ప్లాంట్ ల పని ప్రారంభ మైందని ఆయన అన్నారు. అలాగే ఓవర్ లోడ్, ట్రాన్స్ ఫార్మర్లు ఏన్కూరు, తిమ్మారా వుపేట,గార్ల ఒడ్డు,బురద రాఘ వ పురం,గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు ఏఈ ఉమా కాంత్ తెలిపారు. ఈ కార్య క్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,వ్యవసాయ శాఖ అధికారి నరసింహారా వు,నాయకులు,మేడ ధర్మా రావు,గార్లఒడ్డు ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదంతో కాలిన పామాయిల్ తోట..

### పరిశీలించిన సిపిఎం బృందం

### నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి..

### సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

కొణిజర్ల మే 07ప్రభాత వార్త :

మండల పరిధిలో లక్ష్మీ ్మపురం గ్రామానికి చెందిన రైతు ధరావత్ నంధ్యా నాయక్ సాగు చేస్తున్న పామాయిల్ తోటలో గురువారం నాడు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి భారీ నష్టం జరిగింది. దాదాపు ఐదు ఎకరాల్లో సాగుచేస్తున్న తోటలో రెండు ఎకరాల మేరకు పామాయిల్ చెట్లు కాలిపోయాయి. సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు స్థానిక రైతులతో కలిసి కాలిపోయిన పామాయిల్ తోటను పరిశీలించారు. రైతు ధరావత్ నంధ్యా నాయక్‌ను కలిసి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకొని ఆయనను ఓదార్చారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యాన శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి తక్షణ సాయం అందించాలని కోరారు. అక్కడి నుంచే ఉద్యాన శాఖ అధికారులకు ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బానోతు హరిచంద్, చింతపల్లి ప్రసాద్, దుగ్గినేని అజయ్ కుమార్, షేక్ మహబూబ్ అలీ, తేజావత్ కృష్ణకాంత్, ధరావత్ నరసింహారావు, ధరావత్ ధనమూర్తి, చంటి తదితరులు పాల్గొన్నారు.



# 11నుంచి వేసవి శిక్షణ శిబిరం

కూసుమంచి, మే 7 (ప్రభాతవార్త) :

వేసవిలో పిల్లలు టీవీ, మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా, వారిలో సృజనాత్మకత, శారీరక దృఢత్వం, క్రమశిక్షణను పెంచడమే లక్ష య్ంగా పీఎంశ్రీ కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఈ నెల 11నుంచి 25 వరకు ఉచిత వేసవి శిబిరం ప్రారంభించనున్నట్లు ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఉదయం 8:00 నుంచి 12:00 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో డ్యాన్స్, సంగీతం, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, క్రీడలు, యోగా, క్రాఫ్ట్ వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థులకు స్నాక్స్, మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించారు. జిల్లాలోని 6 నుంచి 9 తరగతి వరకు చదివే విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# లింగం బంజర ఆంజనేయఆలయంలో ధ్వజ ప్రతిష్ట

కారేపల్లి మే 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగం బంజర గ్రామంలో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం నూతన జీవధ్వజ ప్రతిష్ట మహోత్స వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గ్రామంలో జీవధ్వజ స్తంభం, నూతనంగా నిర్మాణం చేసిన గంగమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్టించనున్న గంగమ్మ తల్లి విగ్రహాలను లింగం బంజర, రామలింగాలపల్లి గ్రామాలలో



ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లోకి వచ్చిన ధ్వజస్తంభం, గంగమ్మ తల్లి విగ్రహాలకు వాహనాల ముందు మహిళలు బిందెలతో నీళ్ల పోసి పసుపు కుంకుమలు చల్లి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ప్రతిష్ట కార్యక్రమం రోజు ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ కర్మణా పుణ్య వాచనములు, 8 గంటల 40 నిమిషాలకు యంత్ర, విగ్రహం ప్రతిష్ట 11 గంటలకు పూర్ణా హుతి మండవ ఉద్వాసనలు, ఆశీర్వచనములతో కార్యక్రమాలు ముగుస్తా యని అనంతరం ఆదరణ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారని తెలిపారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలకు విశేషంగా హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమాలన్నీ అర్చకులు అచ్యుత రామారావు శర్మ నేతృత్వంలో జరుగుతున్నాయని తెలిపారు.

# రైతు వారోత్సవాల్లో భాగంగావ్యవసాయ శాఖ మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

వైరా టౌన్ మే 7 (ప్రభాతవార్త)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతువారోత్స వాలు 5 వ రోజు వైరా కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయ శాఖమరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా మున్సి పల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం ఓ అద్భుతమైన కార్యక్రమం అని సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని ఎంతో మంది ఈ కార్యక్రమానికి ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు అన్నారు. వ్యవసాయ శాఖ ఏ ఓ మంజూఖాన్ మాట్లాడుతూ డివిజన్ లో అత్యధికంగా పరికరాలు వైరా మండల రైతులకు అందించమని తెలియజేసారు. భవిష్యత్ లో మరింత వ్యవసాయ పనిముట్ల ను రైతులకు సబ్సిడీ లో అందజేస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ ప్రజలకు మరింత చేరువై సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 99 రోజుల ప్రణాళికలో భాగస్వాములు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పిడి ఓ సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ వైరా నియోజకవర్గ టెక్నికల్ ఏవో అనిల్ కుమార్, వైరా మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, విద్యుత్ శాఖ వైరా ఏఇ పాలేటి సాయి, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ పావని, వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, మెడ రాజేష్, పరిటాల వెంకట నర్సయ్య, ఆలూరి వాసంతి, వెంపటి కీర్తి వైరా మండల సర్పంచులు మరియు రైతులు వైశాఖ అధికారుల విద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## దేవాలయాల్లో పూజలు చేసిన ఐడిసి చైర్మన్ మువ్వ..

**- పిల్లలకు, వృద్ధులకు, బట్టలు పంపిణీ చేసిన మువ్వా సైన్యం**

**సత్తుపల్లి మే 7 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్(టీఎస్ ఐ డి సి) మువ్వ విజయబాబు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గురువారం సత్తుపల్లి జె.వి.ఆర్ పార్క్ ఎదురుగా ఉన్న శ్రీ సాయిబాబా మందిరం, శ్రీ హరి హరాత్మజఅయ్యప్ప స్వామి దేవాలయం లలో గురువారం వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు సతీమణి శ్రీవల్లి దంపతులకు ఆలయకమిటీమర్యాదపూర్వకంగా స్వాగతం పలికి వారిచే ప్రత్యేక పూజలుచేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ స్వామివారి సన్నిధిలో దంపతులకు శాలువాలతో సత్కరించారు. వారి వెంట



బేతుపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) మానస నాని, పిడుగు సత్యనారాయణ,నతోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు దోనపాటి అమరలింగేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు ఇమినేని శ్రీనివాస్, పోలిశెట్టి శివకుమార్, అశోక్, ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మువ్వ పూజలు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సమీపంలో ఉన్న ప్రముఖ క్షేత్రమైన శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవాలయంను రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు దంపతులు శ్రీవల్లి పెళ్లిరోజు సందర్భంగా గురువారం స్వామివారినిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఐడీసీ చైర్మన్ దంపతులకు ఆలయ కమిటీ సాదర పూర్వకంగా వారికి స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు. వారి వెంట బేతుపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) పలువురు ఉన్నారు. ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా హాస్పటల్లో రోగులకు, వృద్ధాశ్రమంలో పిల్లలకు వృద్ధులకు మిఠాయిలు, స్వీట్స్, బట్టలను మువ్వసైన్యం పంపిణీ చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగసభకు తరలిరండి..

**- జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు...**

**సత్తుపల్లి మే 7 ప్రభాతవార్త:**

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి శ్రేణులు కోరుతున్నారు. సత్తుపల్లి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బాణావత్ విజయ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ సన్నాహక సమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు హాజరై మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 4 గం: లకు సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్లో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభజరుగుతుందని తెలిపారు.దేశప్రధానిగానరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాతమొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం వస్తున్న సందర్భంగా దాదాపు 8 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని రాఘవరావు అన్నారు . ఈ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని అన్నారు. ఎన్నికలు జరిగిన 5 రాష్ట్రాల్లో 3 రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి రావడం



సంతోషంగా ఉందని, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రంలో అధికారంలోకి రావడం చారిత్రక విజయమన్నారు. ఇప్పుడు కేంద్ర నాయకత్వం తెలంగాణ రాష్ట్రం పై దృష్టిసారించిందని, దానిలో భాగంగానే మోడీ వస్తున్నారని ఈ సందర్భంగా నాయుడు రాఘవరావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకత్వానికి మార్గదర్శనంచేయనుందన్నారు.ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ బహిరంగ సభకు స్వచ్ఛందంగా ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ సభను జయప్రదం చేయాలని రాఘవరావుకోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంద శివ యాదవ్, నాగమోనిక, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నూతలకంటి పెద్దిరాజు, సాయి యాదవ్, సుబ్రమణ్యం, అశోక్, పెద్ది రాజు, ఎస్కే రహీమ్ తుల్ల, మన్నేని నరసింహ మూర్తి పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

**- రైతు వారోత్సవాల్లో ఏఎంసీ చైర్మన్ ఆనంద్..**

**సత్తుపల్లి మే 7 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, సహకార పరపతి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలోప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలమేరకుమండలంలోని కొత్తూరు రైతు వేదికలో గురువారం ఏర్పాటుచేసిన సదస్సులో చైర్మన్ హాజరై పై విధంగా అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం రైతు ముంగిట ఏర్పాటు చేయడం తదితర ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా చైర్మన్



దోమ ఆనంద్ బాబు రైతులకు వివరించారు. అనంతరం సమావేశంలో గ్రామాలకు చెందిన పలువురు రైతులకు చైర్మన్ దోమ ఆనందబాబు, సహకార సొసైటీల సీఈవోలు, బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి కిరణ్ కుమార్, మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈఓ లు, వీరాస్వామి, వెంకటరత్నం, వినయ్,సతీష్,వెంకటేశ్వరరావు, బ్యాంకు మేనేజర్లు, ఏఈఓ నరేష్, మార్కెట్ కమిటీ అధికారులు సీత,కౌసల్య, తదితరులతో పాటు పలువురు రైతులు హాజరయ్యారు.

## మొదటి దశ ఇందిరమ్మ గృహాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలి: సబ్ కలెక్టర్

**కల్లూరు, మే 07, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి, కల్లూరు ,తల్లాడ, పెనుబల్లి, వేంసూరు,మండలాలలో మొదటి దశ ఇందిరమ్మ గృహాలను పూర్తిస్థాయిలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సూచించారు. ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు, కల్లూరు కమిషనర్ తో గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది మొదటి దశలో మంజూరైన ఇండ్లు పూర్తయిన ఇండ్లు పలు దశల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను సమీక్షి ంచారు. వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా అందించి గృహ ప్రవేశాలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, కల్లూరు కమిషనర్ రాజశేఖర్, విద్యుత్ శాఖ అధికారి పవన్, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజల నుంచి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

## సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన "ప్రసాద్ బాబు"...

**సత్తుపల్లి మే 7 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండలం కాకర్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా తుమ్మూరి ప్రసాద్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ ల పదవీకాలం ముగియవటంతో ప్రభుత్వం గత ఐదు నెలల క్రితం సొసైటీలకు స్పెషలాఫీసర్ లను నియమించింది. ప్రజాప్రతినిధులు లేక అధికారుల పాలనలో ఐదు నెలలు కొనసాగిన ఈ సొసైటీలకు పాత చైర్మన్ లను నియమించాలని హైకోర్టు తీర్పు ఇవ్వటంతో ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడం తో తిరిగి పాత చైర్మన్లు బాధ్యతలను స్వీకరించారు. దీనిలో భాగంగా కాకర్లపల్లి సొసైటీ చైర్మన్గా తుమ్మూరి ప్రసాద్ బాబు, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.శివన్నారాయణ,తోపాటు పాలకవర్గ డైరెక్టర్లు కంచర్ల రమేష్, కిలారి కేశవరావు, కొప్పుల రమేష్, కంచర్ల నాగేశ్వరరావు, కె సర్వేశ్వరరావు, 12 మంది బాధ్యతలస్వీకరించటంతో సొసైటీ పాలకవర్గంతో కొలువుదీరింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వినయ్, పాలకవర్గ డైరెక్టర్లు, పలువురు గ్రామస్తులు హాజరయ్యారు.

## పెనుబల్లి రైతు వేదికలో రైతు వారోత్సవ కార్యక్రమం

**పెనుబల్లి, మే 07, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రైతు వేదిక పెనుబల్లి లో వ్యవసాయ మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రైతు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 11 లక్షల 66 వేలు వినియోగించుకుని 14 తైవాన్ స్ప్రేయర్స్, 4 బ్యాటరీ స్ప్రేయర్స్, 10 రోటోవేటర్స్, 6 9 పళ్ళ గొర్రు, 4 2 ఎమ్బి ఫ్లఫ్, 1 హాఫ్ కేజ్ వీల్స్, 2 వరి గడ్డి యంత్రాలు రైతులకు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇవన్నీ రైతు అభివృద్ధి కొరకు కల్పించిన మౌళిక వసతులు అని అన్నారు. అలాగే రైతు సోదరులు పామాయిల్ పంటను సాగు చేసుకుంటే భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం పొందవచ్చని తెలిపారు. ఒక ఎకరా వరి సాగు అయ్యే నీటితో 4 ఎకరాల పామాయిల్ పండించుకోవచ్చన్నారు.ఎన్ ఎమ్ ఈ ఓ సిపి పథకము కింద పామాయిల్ పండించే రైతుకు ఎకరాకు రూ.50, 918/ వివిధ విభాగాలుగా ప్రోత్సాహకాలు రైతులకు నేరుగా ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతా లో జమ చేస్తుంది అన్నారు. 8 సంవత్సరాల తోటలలో కోకో, పిప్పళ్ళు, వక్క వంటి ఇతర అంతర పంటల సాగు చేసుకుని అదనపు ఆదాయం పొందవచ్చు అని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పెనుబల్లి విద్యుత్ శాఖ అధికారి రవి తేజ, విద్యుత్ శాఖ ద్వారా అమలు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సౌర విద్యుత్ ఉత్పత్తి యొక్క ఆవశ్యకత మరియు సౌర విద్యుత్ కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి ఎమ్ కుసుం పథకం మరియు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు గురించి రైతులకు వివరించి సౌర విద్యుత్తును స్వతహాగా తయారు చేసుకోవడం వలన రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు గురించి విశదీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి, వియం బంజర్, గంగదేవిపాడు, ఎర్ల బంజర్, కొండ్రుపాడు, గణేషునిపాడు, వివిధ పంచాయతీల గౌరవ సర్పంచులు, ఎంఎంసి వైస్ చైర్మన్ రాచబోయిన కోటేశ్వర రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంది వెంకటేశ్వర రావు , మండల పెద్దలు చీకటి రామారావు , పెనుబల్లి మండలం వ్యవసాయ విస్తరణ అధికారులు, పెనుబల్లి, లంకపల్లి విద్యుత్ శాఖ ఏఈలు జి.రవితేజ, కె. భుజేంద్ర కుమార్ పాల్గొన్నారు.



# ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు పరిపాలనపై వైద్యులు దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటుపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**వైద్యులు సమయపాలన పాటించాలి...**

**డాక్టర్ అందుబాటులో లేరు అనే పరిస్థితి రాకూడదు**

**రోగులు, వారి బంధువులతో ఓర్పుగా, మర్యాదపూర్వకంగా మాట్లాడాలి**

**ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం వైద్య విభాగం,మే 7(ప్రభాత వార్త )

ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు పరిపాలనపైనా వైద్యులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షి ంచారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా నమోద వుతున్న రోజువారీ ఓపీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో పనిచేయని యంత్రాలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో ఉన్న పరికరాల పనితీరుపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ లో భాగంగా ప్రతి పీహెచ్‌సీ స్థాయిలో అవసరమైన ల్యాబ్ పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం అదనంగా ఒక 108 వాహనం, రెండు 102 వాహనాలు అవసరమని అధికారులు సమావేశంలో తెలిపారు. పాముకాటు నివారణ మందులు అన్ని పీహెచ్‌సీల్లో తగిన నిల్వలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వైద్య వనరులు, వైద్యుల సంఖ్య, మెరుగుపర్చాల్సిన వైద్య సేవలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గర్భిణీ మహిళకు వంద శాతం ఏఎన్‌సీ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం లకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించాలని, 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల తల్లిదండ్రులను ప్రతి ఆశా కార్యకర్త స్వయంగా సంప్రదించి వ్యాక్సిన్ వేయించేలా చూడాలని ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ పనిచేయాలని, ఎన్‌సీడీతో పాటు ఇతర ఆరోగ్య సూచికలపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. వైద్యులు వైద్య సేవలతో పాటు పరిపాలనా బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాపై ప్రజల అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అందరూ సమిష్టిగా నెరవేర్చాలని తెలిపారు. వైద్యులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఆసుపత్రుల్లో అనవసర గందరగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. ఒక వైద్యుడు డ్యూటీ ముగించేముందు మరో వైద్యుడు ఆసుపత్రికి చేరుకున్న తర్వాతే వెళ్లాలని, డాక్టర్ అందుబాటులో లేరు అనే పరిస్థితి ఎక్కడా రాకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రులకు అవసరమైన ప్రాథమిక ఫర్నిచర్ పూర్తిగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది రోగులతో ఓర్పుతో, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, కఠిన పదజాలం ఉపయోగించకుండా మృదువుగా మాట్లాడాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ... ఆసు పత్రుల్లో అవసరమైన మరమ్మతులు, ఫర్నిచర్‌కు సంబంధించిన అంచనాలను గురువారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు వ్యయం లక్ష లోపు ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందిస్తే కోటేషన్ ద్వారా నేరుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టవచ్చని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డీఎంహెచ్ఓ చందు నాయక్, ఎన్‌సీడీ పీవో డాక్టర్ అరుణాదేవి, డీఐఓ డాక్టర్ పి. సంపత్, ఐడీఎస్పీ పీవో డాక్టర్ ఐ. మోత్యా, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో ఎఫ్‌డీవో, డీఆర్‌వో

**రూ. 3.5 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఎఫ్‌డీఓ, డీఆర్ఓ**

భద్రాచలం, ప్రభాతవార్త

భద్రాచలం అటవీశాఖ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో రూ.3.50 లక్షలు లంచం తీసుకుంటూ భద్రాచలం డివిజనల్ ఫారెస్టు అధికారిణి సుజాత, చర్ల ఇన్‌చార్జి డీఆర్‌వో కృష్ణయ్యలు పట్టుబడ్డారు. చర్ల మండలం పూసగుప్ప ప్రాంతంలో నూతన రోడ్డు వేస్తున్న సమయంలో అటవీ శాఖకు చెందిన కొన్ని చెట్లను తొలగించాల్సి వచ్చింది. ఈ నిబంధనల ఉల్లంఘనను సాకుగా చూపి, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు భద్రాచలం ఫారెస్ట్!! డివిజనల్ ఆఫీసర్ సుజాత, చర్ల ఇన్చార్జి డీఆర్‌వో కృష్ణయ్య రూ. 10 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో గురువారం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో అధికారులు అటవీశాఖ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సమయంలో రూ.3.5 లక్షల లంచం తీసుకుంటుండగా ఇరువురు అధికారులను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ విలేకర్లతో మాట్లాడుతూ ఇద్దరు అటవీశాఖ అధికారులకు మాకు వచ్చిన సమాచారం ఆధారంగా గురువారం పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వీరిని ఏసీబీ కోర్టు హైదారబాద్‌లో హాజరుపరుస్తామని తెలిపారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తూ తమను ఏసీబీకి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 7 (ప్రభాతవార్త:




గురువారం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గురువారం గోడౌన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనుమతి లేని వ్యక్తులను గోడౌన్ పరిసరాల్లోకి అనుమతించరాదని భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తనికెళ్లలో బెట్టింగ్ పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్

**వార్త ఎఫెక్ట్.!**

**జిల్లాలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లపై " కాయ్ రాజా కాయ్ "కథనం.**

**నిఘా పెట్టిన పోలీసులు.**

**బెట్టింగుల మాయలో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు : వైరా ఏసిపి సారంగపాణి**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

జిల్లాలో ఐపీఎల్ సీజన్ ప్రారంభం కావడంతో చాప కింద నీరులా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులు జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల నాలుగవ తేదీన వార్త దినపత్రిక ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లపై విశ్వసనీయ సమాచారంతో " కాయ్ రాజా కాయ్ " శీర్షికన కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన జిల్లా పోలీస్ యంత్రాంగం బెట్టింగ్ లపై నిఘా ఏర్పాటు చేసింది. గురువారం వైరా ఏసిపి సాదుల సారంగపాణి ఆధ్వర్యంలో వైరా సబ్ డివిజన్ పరిధిలోని తనికెళ్లలో హోటల్ వద్ద క్రికెట్ బెట్టింగ్ లు నడుస్తున్నాయన సమాచారంతో కొనిజర్ల పోలీసులు దాడి చేసి



ఒకరిని అదుపులోకి తీసుకోగా మరికొందరు పరారీ అయ్యారు. కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో అక్రమంగా ఐపీఎల్2026 క్రికెట్ బెట్టింగ్ నిర్వహి స్తున్న నిందు తుడిని కొణిజర్ల పోలీసులు అదుపులోకి తీసు కున్నట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. తనికెళ్ల గ్రామంలోని అమ్మ టిఫిన్ సెంటర్ వద్ద ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సూరజ్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించా రన్నారు. ప్రధాన నిర్వాహకుడు గుగులోత్ వెంకటేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందుతుడు వద్ద నుండి రూ.3,000 నగదు, బెట్టింగ్‌కు సంబంధించిన 8 రాతపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. దర్యాప్తులో నిందితులు మొబైల్ ఫోన్ కాల్స్ ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడైందన్నారు. బెట్టింగ్‌లో పాల్గొన్న వారి నుండి డబ్బులు సేకరించి, మ్యాచ్‌లు పూర్తైన తర్వాత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని విజేతలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 103/2026 కింద తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి. వైరా ఏసిపి సారంగపాణి. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఏసిపి విజ్ఞప్తి చేశారు. బెట్టింగులకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు పిల్లల మీద ఎంతో నమ్మకం ఉంచి వారిని చదివిస్తున్నారని విద్యార్థులు, యువత ఇలాంటి బెట్టింగులకు బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు.సీపీ సునీల్ దత్ ఆదేశాలతో బెట్టింగ్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతామని, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి సమాచారం అందించాలని కోరారు.

# రైతులు సోలార్ విద్యుత్ పై దృష్టి సారించాలి

**ప్రభుత్వం సబ్సిడీ లతో ప్రోత్సాహం**

**రైతు భూములే విద్యుత్ కేంద్రాలు!**

**పీఎం కుసుమ్‌తి పథకంతో రైతులకు అదనపు ఆదాయం**

**ఉచిత విద్యుత్ లైన్లు, ప్రభుత్వ సబ్సిడీలతో ప్రోత్సాహం**

**మండల విద్యుత్ ఏ ఈ వెంకటేశ్వర్లు**

*కారేపల్లి మే 7(ప్రభాతవార్త*

రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందే సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సబ్సిడీలతో ప్రోత్సహిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ ఏఈ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. సింగరేణిమండల పరిధిలోని రోట్టమాకిరేవు గ్రామ రైతు వేదికలో గురువారం ప్రభుత్వం నిర్వహిస్తున్న"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాల అనుసంధానం కార్యక్రమాన్ని వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ శాఖ ఏ.ఈ మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయాలను నివారించడానికి కవర్డ్ కండక్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 10228 మంది వినియోగదారులకు ప్రభుత్వం ఏడున్నర కోట్ల రూపాయలు లబ్ధి చేకూరుస్తూ 200 యూనిట్ల విద్యుత్తు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. రైతులు సంప్రదాయ వ్యవసాయంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందని తెలిపారు. పీఎం కుసుమ్‌తి పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసి, అవసరానికి మించి మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి ఆదాయం పొందవచ్చని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి సబ్సిడీ కూడా అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోలార్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు విద్యుత్ శాఖ రైతులకు పూర్తి సహకారం అందిస్తోందని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఒక కిలోమీటర్ వరకు ఉచితంగా లైన్ సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు. సరైన కెపాసిటీ మోటార్ల వినియోగంతో విద్యుత్ ఆదా అవడంతో పాటు మోటార్లు ఎక్కువకాలం మన్నికగా పనిచేస్తాయని సూచించారు. వోల్టేజ్ నియంత్రణ కూడా సులభమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోందని గుర్తు చేసిన ఆయన, ప్రభుత్వ హాస్టళ్ళు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఉచిత విద్యుత్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత మీటర్లు ఏర్పాటు చేసి, విద్యుత్ బిల్లులను పంచాయతీ ద్వారా చెల్లించే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి సోలార్ వినియోగం కీలకమని, భవిష్యత్తులో ప్రతి గ్రామం విద్యుత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా నిజమైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ఈ సభలో మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ మాట్లాడుతూ మండలంలో ఇటీవల 30 మంది రైతులు మృతి చెందగా కుటుంబానికి కోటి 50 లక్షల రూపాయలకు పైగా రైతు బీమా కింద అందజేసినట్లు తెలిపారు. సింగరేణి మండలంలో5246 రైతులకు 46 కోట్ల 75 లక్షల రూపాయల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని అధికారులను సూచించారు. ఈ నెల 10వ తేదీ లోపు మొక్కజొన్న రైతులకు సంబంధించిన కొనుగోలు పూర్తి చేయాలని సంబంధిత వ్యవసాయ సొసైటీ సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మీదనే ఆయా శాఖల పురోగతి కనబడుతుందన్నారు. వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి సాంప్రదాయక పంటలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభదాయకమైన పంటలపై రైతులకు మార్గనిర్దేశం చేయబడింది. ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం సాధ్యమవుతుందని, అంతర పంటల ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోతివీరస్వామి, దుబ్బతండా సర్పంచ్ మత్రు నాయక్, గిద్ద వారి గూడెం సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, ఏఈవోలు మహేష్, చంద్రకళ, మున్నీ విద్యుత్ శాఖ అధికారులు, గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప దేవాలయంలో కొలువై ఉన్న శిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సవ వేడుకలు

**పూజా కార్యక్రమాల్లో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు**

*వైరా టౌన్ మే 7 (ప్రభాతవార్త)*

వైరా శాస్త్రా నగర్ శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం శిరిడి సాయి మందిరం 17వ వార్షికోత్సవ వేడుకలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా షిరిడి సాయి బాబాకు బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్ర సహ ఇన్చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొంగులేటి సుధాకర్ రెడ్డి హోమం పూజలో పాల్గొన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. శిరిడి సాయిబాబా ఆశీస్సులతో దేశ ప్రజలకు మంచి శుభం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి మహేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ నిర్వాహకులు పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ఇన్చార్జ్ బి భాగ్యరెడ్డి, జిల్లా నాయకులు శ్యామ్ రాథోడ్, పట్టణ అధ్యక్షుడు మునుబోతు వెంకటకృష్ణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హీట్ పెరుగుతుంది..ఉక్కపోస్తోంది

**.సమ్మర్ ఎఫెక్ట్ తో నిద్రలు మానుతూకూల్ కూల్ వెదర్ వైపు పరుగులు**

**కూలర్..ఏసీ కొనుగోలుకు మొగ్గు**

**అమాంతంగా రేట్లు పెంచేస్తున్న నిర్వాహకులు**

**ఒక్కో కూలర్ పై రూ.3000 వేలు అధికం**

**సామాన్యులకు శాపంగా సీజన్లుపెరుగుతున్న విద్యుత్ వినియోగం**

**ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం**

*ఏన్కూరు,మే07,,ప్రభాత వార్త :*

వేసవిలో భానుడి ప్రతాపం కొనసాగుతుంది రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వేడి గాలులు, ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఉదయం నుంచే మండే ఎండ మధ్యాహ్నానికి ఉక్కపోతతో అలసిపోవడంతో బయటికి అడు గు పెట్టాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు, ఉద్యోగులు, చిన్నారులు, వేడి గాలులకు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఇంతలా అలసిపోయి రాత్రి కునుకు తీద్దామంటే మధ్యాహ్నం వేడిమి భూమిపై ప్రభావ ము చూపిస్తూ, సాయంత్రానికి ప్రెషర్ కుక్కర్ లా ఉడికిపోతుంది. మరోవైపు విజృంభిస్తున్న దోమలతో నిద్రలు కూడా కరువవుతున్నాయి. దీంతో చాలా వరకు ప్రజలు రాత్రంతా జాగారాలు చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎండ వేడిమిని తాళలేక కూలర్లు, ఏసీలు వైపు మొగ్గు చూపుతున్నారు. ఉపశమనం కోసం గంట నిద్ర దొరికితే చా లంటూ సామాన్యులు జీవనం సాగిస్తున్నారు. మారుతున్న ప్రతి సీజన్ సామాన్యులకు శాపంగా మారుతోంది.

**ఉష్ణోగ్రతలతో కూలర్లు, ఏసీలు వైపు**

ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకోవడంతో ప్రజలు రాత్రివేళల కూడా ఊపిరి పీల్చుకునే పరిస్థితి లేక.. ఇబ్బందులు పడుతున్నారు. పగటిపూట ఎండ తాకిడి తోనే కాదు, రాత్రి వేళ్లలోనూ వేడి తగ్గకపోవడం వలన నిద్ర లేమితో ప్రజ లు అలసటకు గురవుతున్నారు. ఇటీవల రోజులలో కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోద వుతుండటంతో ఇళ్లలోకి గాలి సరిగా రాకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఫ్యాన్లు మాత్రమే సరిపోక పోవడం తో ప్రజలు కూలర్లు, ఏసీల వైపు పరుగులు పెడుతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు కూలర్ల కొను గోలుకు మొగ్గు చూపుతుండగా మార్కెట్లో డిమాండ్ పెరుగుతోంది.

**ఒక్కో కూలర్ పై రూ.3000 వేలు అధికం**

మార్కెట్లో కూలర్లు, ఏసీలను కొనేందుకు ప్రజలు మొగ్గుచూపుతుండటంతో షాపు నిర్వాహకులు రేట్లను అమాంత ముగా పెంచేస్తున్నారు. పర్సనల్ కూలర్ (చిన్నది)టవర్ కూలర్ (మద్యస్థం)డెజర్ట్ కూలర్( పెద్దది)వంటి రకాలు వి నియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. అవసరానికి అనుగుణంగా సైజు మోటార్ సామర్థ్యము బ్రాండ్ ను చూసుకొని కొనుగోలు చేయాలని వ్యాపారులు సూచిస్తున్నారు. మార్కెట్లో కూలర్ల ధరలు సుమారు. రూ. 2,500 నుండి రూ. 10,000 వేల వరకు ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధరలు రూ. 1000 నుంచి 3000 వేల వరకు పెరిగినట్లు తెలుస్తోంది. ఐరన్, పీవీసీ ముడిసరుకు ధరలు పెరగడం వల్లే రేట్లు పెంచేసి ఇష్టరీతిన డబ్బులు దండుకుంటున్నారు. ఇక ఏసీల సంగతి అలాగే ఉంది. సీజన్ పేరుతో దోపిడీ కామన్ గా మారింది. ఏదేమైనా పెరు గుదల సామాన్యుడిపై భారం మోపుతూ శాపంగా మారుతోంది.

**సామాన్యులకు శాపంగా సీజన్లు**

వేసవి తీవ్రత ముఖ్యంగా సామాన్యుడి పై తీవ్రంగా ప్రభావితం చూపుతున్నాయి. సీజన్ మారుతుంది అంటే చాలు దానికి అనుగుణంగా మలుచుకోవలసి వస్తుంది. ఓవైపు ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్న ఖర్చులతో సతమతమ వుతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు తక్కువ ఖర్చుతో చల్లదనం కోసం కూలర్లను కొనుగోలు చే స్తుండగా ఆర్థికంగా స్తోమత ఉన్నవారు ఏసీలను అమర్చుకుంటున్నారు. సామాన్యులు కాస్తంత ఉపశమనం కోసం నిద్రలు మానుకుంటూ తెల్లారే వరకు ఎదురుచూస్తున్నారు.

**రిపేర్ కు కూడా డిమాండ్**

కొత్త కూలర్ల తోపాటు పాత కూలర్ల రిపేర్లకు కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. మోటార్ మరమ్మతులు, గడ్డిమార్పు వైర్ల సర్దుబాటు వంటి పనులతో ఎలక్ట్రీషియన్లు, టెక్నీషియన్లకు ఉపాధి పెరిగింది. వేసవి మూడు నెలలు వీరికి బిజీ సీజన్ గా మారింది.

**పెరిగిన విద్యుత్ వినియోగం**

వేసవి ప్రభావంతో విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరిగింది. సాయంత్రం నుంచే కూలర్లు, ఏసీలు ఆన్ చేయడం వల్ల పవర్ లోడ్ పెరిగి, కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయాలు కూడా ఎదురవుతున్నాయి. దీని వలన ప్రజల అసహ నం మరింత పెరుగుతుంది. ఈ వేసవిలో ఎండ తీవ్రత ప్రజలను బెంబేలెత్తిస్తుండగా కూలర్లు, ఏసీలు, ఇప్పుడు ప్రతి ఇంటికి అవసరమైన సాధనాలుగా మారుతున్నాయి.

**ఆరోగ్యం పై ప్రభావం**

వేడి గాలులు అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజల్లో తలనొప్పి, అలసట, డీహైడ్రేషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని ప్రముఖ వైద్యులు హెచ్చరిస్తున్నారు. అవసరం లేకుండా మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకూడదని.. నీరు ఎక్కు వగా తాగాలని సూచిస్తున్నారు. ఎండలు విపరీతంగా ఉండడం వల్ల వలన చల్లని తాగునీటి కోసం చలి వేంద్రాలు ఏ ర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమ్మర్ ఎఫెక్ట్ ప్రజల రోజువారి జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. వేడి తగ్గే వరకు ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం

**బిజెపి జాతీయ నాయకులు పొంగలేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు**

వైరా టౌన్ మే 7 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలు నెరవేర్చటంలో విఫలమైందని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లా వైరా నియోజక వర్గ కేంద్రంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్ర సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా ఇన్చార్జ్, బి భాగ్యరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం ఎన్నికలలో ఇచ్చిన ఉచిత హామీలు నేటికీ నెరవేరలేదని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం అని ఎద్దేవా చేశారు. కమీషన్ల కాంట్రాక్టర్ల కోసమే మంత్రులుగా పని చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. దాని ప్రభావంతో ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ పుదుచ్చేరి అస్సాం అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించిందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పిఎంకె డీఎంకే లెఫ్ట్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రధాని మోడీ దేశంలో సుపరిపాలన అందిస్తున్నారని అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుండి వేలకోట్ల రూపాయలు నిధులు అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల నాటికి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు శ్యామ్ రాథోడ్, పట్టణ అధ్యక్షుడు మనుబోతు వెంకటకృష్ణ, రూరల్ అధ్యక్షుడు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేత

ఏన్కూరు, మే 07, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర ఐకెపి వీఓఏ జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐకెపి కార్యాలయంలో ఏపిఎం శ్యామ్ కుమార్ కు సమ్మె నోటీసుతో కూడిన వినతి ప త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఓఏల జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ పేదల అభివృద్ధి కోసం ని రంతరం సేవలందిస్తున్న తమను ప్రభుత్వం పూర్తిగా నిరక్ష ్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్స రా లుగా తక్కువ వేత నాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత, సరైన వేతనం, సంక్షేమ సౌకర్యాల విషయ ములో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వీఓఏల ప్రధాన డిమాండ్లలో నెలకు రూ. 20 వేల కనీ స వేతనము, ప్రత్యేక హె చ్ఆర్ పాలసీ అమలు, సీసీ సదుపాయాల కల్పన, పెండింగ్ టీఏ బిల్లుల చెల్లింపు, 58 సం వత్సరాల వరకు ఉద్యోగ భద్రత వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పం దించాలని కోరారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మే 18వ తేదీలోపు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తం గా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. సమ్మెకు ముందు పలు దశల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడు తున్నట్లు వెల్ల డించారు. ఇప్పటికే జిల్లా పీడీలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, అదేవిధంగా మండల కేంద్రాల్లో ఏపీ ఎం, ఎంఎస్, వీఓ ఓబీ అధికారులకు సమ్మె నోటీసులు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే మే 9వ తే దీన స్థానిక ఏ మ్మెల్యేలను కలిసి సమస్యలను వివరించడం జరుగుతుందని, మే13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిర సనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వీఓఏల ఉద్యమంలో చురుకుగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వీఓఏలు, పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం.

**.15 న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేద్దాం..**

కొణిజర్ల మే 07 ప్రభాత వార్త :

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం అని వ్యకాస జిల్లా అద్యక్షుడు మెరుగు సత్యనారాయణ డివిజన్ అద్యక్షుడు తాళ్లపల్లి క్రిష్ణ లు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీ ్మ పురం పెద్ద రాంపురం గుబ్బగుర్తి ఆంజనాపురంగద్దలగూడెం తదితర గ్రామాల్లో గురువారం వారు పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల15వ తేదీన కలెక్టర్ కార్యలయం వద్ద ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా ఉందని ఈ ధర్నా లో జిల్లా లో ఉన్న ఉపాధి కూలీలంత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఈజిఎస్ పేరు మార్చి జివిరాంజీ పథకం పెట్టాలని కేంద్రం కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ,రెండు సార్లు ఫోటోలు తీసేవిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించాలని కోరారు. పనిదినాలు పెంచి రోజుకి600 చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస సీనియర్ నాయకులు పూల్లూరి వెంకటేశ్వర్లు ,వ్యకాస మండల కార్యదర్శి చింతపల్లి ప్రసాద్, బాణోత్ హరిచంద్ ,తేజావత్ సీతారాములు, చల్లా వెంకటనారాయణ ,జంగిలి లక్ష ్మయ్య ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## బీరోలులో మండల స్థాయి రైతు వారోత్సవం:

**కుసుం పథకంపై అవగాహన**

తిరుమలాయపాలెం, మే 07(ప్రభాత వార్త):

మండలంలోని బీరోలు రైతు వేదికలో బుధవారం మండల స్థాయి రైతు వారోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ, విద్యుత్ శాఖ అధికారులు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి మాట్లాడుతూ "రైతులకు విద్యుత్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే ఈ వేదికపై తెలియజేయాలని, విద్యుత్ శాఖ అధికారులు వాటిని తక్షణమే పరిష్కరిస్తారని" తెలిపారు. అంతేకాకుండా "రైతులు ముందస్తు చర్యలు చేపట్టి, నూతన సాంకేతిక విధానాలైన వ్యవసాయ యాంత్రీకరణను అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించుకుని లాభసాటి వ్యవసాయం చేయాలని" సూచించారు. అలాగే ఎస్ఎంఏఎం పథకం ద్వారా సబ్సిడీపై పంపిణీ చేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాల గురించి, వాటి వినియోగంపై రైతులకు వివరించారు. తిరుమలాయపాలెం, బచ్చోడు ఎలక్ట్రిసిటీ ఏఈలు మాట్లాడుతూ "ప్రధానమంత్రి కుసుం పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయని, ఈ పథకం కింద రైతులు తమ బీడు భూములు, వ్యవసాయానికి యోగ్యం కాని భూములలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి విక్రయించవచ్చని" వివరించారు. దీనివల్ల ప్రభుత్వంతో పాటు రైతులు కూడా ఆర్థికంగా లాభపడతారని తెలిపారు. భవిష్యత్తులో



వ్యవసాయ పంపుసెట్లను సోలార్ ప్యానల్స్ ద్వారా నడిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), విద్యుత్ శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామం పంచాయతీకి శవ పేటిక బహుకరణ

నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:

మంగాపురం తండా గ్రాపంచాయతీకి శవ పేటిక ను గ్రామానికి చెందిన విద్యుత్ సంస్థ డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు బహుకరించారు. గురువారం మంగాపురం తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ సర్పంచ్



ధీరావత్ ఆశోకరాణి ఆధ్వర్యంలో శివపేటికను గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకా ర సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ చివర మజిలీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధీరావత్ కోటేశ్వరరావు శవ పేటిక ను ఉచితంగా అందించారని చెప్పారు. ఎవరి వద్ద చందాలు అడగకుండా గ్రామస్తుల సౌకర్యార్థం పంచాయతీకి కొనుగోలు చేసి అందించటం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారాంపేట సొసైటీ అధ్యక్షుడు దీర్ఘావత్ బాలాజీ, మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, రమణ, మోహన్ రావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సోము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

నేలకొండపల్లి మే 7 ప్రభాతవార్త:

భైరవునిపల్లి గ్రామం నందు గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కంఠ



మహేశ్వరస్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, వన మైసమ్మ దేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 9వ ఏది నుంచి 12 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందాలని గౌడ సంఘం ప్రతినిధులు కోరారు. ఈనెల 9 వ తేదీ ఉదయం 6 గంటలకు శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం నుంచి దేవతల విగ్రహాలను ఊరేగింపుగా గ్రామం లోకి తీసుకువస్తారు. ఈ ఊరేగింపులో గౌడ కులస్తుల, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూలు, జలాలతో స్వాగతం పలకాలని నిర్వాహకులు కోరారు.

## మత్స్యరైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

కూసుమంచి, మే 7 (ప్రభాతవార్త) :

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్, షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మొదటి రోజు గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనట్లు పాలేరు స్థానం శాస్త్రవేత్త శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు రైతులకు పలు అంశాలపట్ల అవగాహన కల్పించారు.



## బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

**నెల్లికుదురు మే 7 ప్రభాతవార్త :**
మండలంలోని శ్రీరామగిరి ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం చైర్మన్ గుండా వెంకన్న తో పాటు డైరెక్టర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సీఈఓ కత్తుల వెంకన్న మాట్లాడుతూ



నూతనంగా సొసైటీ ఎన్నికలు జరిపి పాలకవర్గం పదవి బాధ్యతలు చేపట్టకున్నా ప్రభుత్వం సొసైటీ పాలకవర్గాలను రద్దు చేయడం పట్ల కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని పాత వారిని పదవి కాలం రద్దు చేయకుండా కొనసాగించాలనే హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డి సి ఓ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం పూర్తిస్థాయి పాలకవర్గానికి ఈరోజు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు చైర్మన్ గుండా వెంకన్న మాట్లాడుతూ హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బానోతు భోజ్యా డైరెక్టర్లు తండా నరసయ్య, వనగండ్ల లక్షి ్మ, నరసయ్య, యాకలక్షి ్మ, దేవేందర్, శేఖర్,శంకర్, కళమ్మ, రాజిరెడ్డి, లచ్చు, సమ్మయ్య తదితరులు ఉన్నారు

## నూతన అతిథి గృహానికి రూ" 3 కోట్లు మంజూరు

### ఆర్!!బి డిఈఈ శ్రీకాంత్

**నెల్లికుదురు మే 7 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో నూతన రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ నిర్మాణానికి రూ" 3 కోట్లు మంజూరు అయినట్లు గూడూరు సబ్ డివిజన్ డిఈఈ పూజారి శ్రీకాంత్ తెలిపారు గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పాత అతిథిగృహం శిథిలావస్థకు చేరుకుందని



నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసిందని తెలిపారు, నూతన హంగులతో నిర్మించే భవనానికి స్థల పరిశీలన చేయడం జరిగిందని భవన నిర్మాణం తో పాటు అతిథి గృహం ముందున్న డబ్బాలకు బదులుగా వ్యాపార సముదాయ గదులు నిర్మించడం జరుగుతుందన్నారు ఈ వ్యాపార సముదాయాల ద్వారా సంబంధితశాఖ తో పాటు గ్రామపంచాయతీకి కొంత ఆదాయం వస్తుందని తెలిపారు ఈ సందర్భంగా వారి వెంట స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మోనేందర్ తదితరులు ఉన్నారు

## జనాభాగణన పారదర్శకంగా ఉండాలి

### తహసిల్దార్ చందా నరేష్

**నెల్లికుదురు మే 7 ప్రభాతవార్త :**
ఈనెల 11 నుండి మండలంలో నిర్వహించే 2026 జనాభా గణన పారదర్శకంగా నిర్వహించాలని సూపర్వైజర్లకు, ఎన్యుమ రేటర్లకు స్థానిక



తహసిల్దార్ చందా నరేష్ సూచించారు గురువారం సుమారు 95 మంది సూపర్వైజర్లు ఎన్యుమ రేటర్లకు గ్రామాల కేటాయింపు తో పాటు అలాట్మెంట్ ఆర్డర్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడారు మండలంలో మొత్తం 140 బ్లాకులు చేయడం జరిగిందని వారికి సంబంధించిన మ్యాపులు, కిట్లు ప్రతి ఎన్యుమరేటర్ కు అందివ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్యుమరేటర్ లు పాల్గొన్నారు

## మంగ్యా నాయక్ ను పరామర్శించిన రంజిత్ రెడ్డి

**నెల్లికుదురు మే 7 ప్రభాతవార్త :**
అనారోగ్య కారణాలవల్ల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ తండ్రి మంగ్యా నాయక్ ను గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసం రంజిత్ రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఆయన త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షి ంచారు అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడిన ఆయన మండల అభివృద్ధి కోసం పాఠశాల భవన నిర్మాణం, శిథిలమైన గ్రంథాలయ, అతిథి గృహాల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవలసిందిగా అధికారులకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు మండలంలోని అన్ని గ్రామాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేయాలని తన స్వగ్రామం రామన్నగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు



## విద్యుత్ ను పొదుపుగా వాడి ఆర్థికంగా బలపడండి

**వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ విద్యుత్**

**ప్రమాదాల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త**

**రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు**

**భూమిలోనే కలియ దున్నుకోవాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సదస్సులో విద్యుత్,**

**వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధుల పిలుపు**

**కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:**
విద్యుత్ ను పొదుపుగా వాడి ఆర్థికంగా బలపడాలని ట్రాన్స్ కో డిఈ ఎన్.రామారావు, ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు, ఏవో బి.తారా దేవి పిలుపునిచ్చా రు.కామేపల్లి రైతు వేదికలో ప్రజా పాలన



ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రై తులు, వినియోగదారుల అవగాహన సదస్సు లో వారు పాల్గొని ప్రసంగించారు.రైతు వారోత్స వాల ప్రాధాన్యతను వివరించారు.వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు.పీఎం కుసుమ్ పథకం పై రైతులకు అవ గాహన కల్పించారు.విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని కోరారు.రైతులు పంట అవశేషాలను కాల్చవద్దని, భూమిలోనే కలియ దున్నుకోవాలని కోరారు.ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు.నానో ఎరువుల వాడకం రైతులకు లాభదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి స ర్పంచ్ అజ్మీర బుల్లి, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, పింజరమడుగు ఉప సర్పంచ్ వింజం నాగభూషణం,వ్యవసాయ విస్తరణ అధికారులు పి.వేదిత,జి.దీపక్ రెడ్డి, బి.భాస్కర్, జి.ఉష,బి.జగదీశ్వర్,విద్యుత్ శాఖ సిబ్బంది నరసింహారావు,సుధా శ్రీని వాస్, ముడిక శ్రీనివాస్, బి.నాగేశ్వరరావు, నాగరాజు,రైతులు దీవెల రంగయ్య,కొమ్మినేని భద్రయ్య,ఏపూరి మహేందర్ కుమార్,తోటకూరి శివయ్య,షేక్ ఫత్తే మహమ్మ ద్, గింజల నరసింహారెడ్డి,అజ్మీర రాందా స్, అజ్మీర చిన్న,అజ్మీర రమేష్, భుక్యా సీతారాములు, నల్లమోతు లక్ష ్మయ్య,నల్లమోతు వెంకట నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్ ను మర్యాదపూర్వ కంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు,యు వజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ను గురువారం ఖ మ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ,అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు,కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై వా రు చర్చించినట్లు తెలిసింది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటు న్న సమస్యలు,సాగునీటి అవసరాలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై నాయకులు తమ అభి ప్రాయాలను ఈ సందర్భంగా వ్యక్తం చేశా రు.డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రా వాలని సూచించినట్లు సమాచారం.పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ భేటీ సందర్భంగా



పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్న నాయ కులు,భవిష్యత్తులో ప్రజా సేవలో మరింత చురుకుగా పనిచేయాలని సంకల్పం వ్య క్తం చేశారు.

## ప్రధాని మోడీ సభను జయప్రదం చేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ లాల్

**నెల్లికుదురు మే 7 ప్రభాతవార్త:**
ఈనెల 10న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగు ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయాలని బిజెపి శ్రేణులకు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మదన్ లాల్ పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి రాస యాకిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు దేశాభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని దేశాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచడమే లక్ష ్యంగా కేంద్రం పనిచేస్తుందన్నారు మోడీ సభను విజయవంతం చేయాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య మాజీ ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు, తోట రమేష్,చట్ల సంతోష్,కొప్పు లక్ష ్మణ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

